సూర్య

www.suryaa.com

17వ వసంతంలోకి

నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట

శుక్రవారం 31, మే 2024 పేజీలు - 8


# ఆలయంలో నిత్యారాధనలు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో గురువారం నిత్య ఆరాధనలు శాస్త్రయుక్తంగా సాగాయి. హరిహరులను ఆరాధిస్తూ మొక్కులు చేపట్టారు. వేకువజామున సుప్రభాతం చేసి పూజారులు హారతి నివేదించారు. ఉత్సవమూర్తులకు అభిషేకించి అర్పించారు. వేదమంత్రాలతో ఆలయంలో సుదర్శన నారసింహ హెూమం చేపట్టారు. విశ్వక్సేన ఆరాధనతో నారసింహ కళ్యాణం చేశారు. చరమూర్తుల మందిరంలో రామలింగేశ్వర స్వామిని కొలుస్తూ అభిషేకం చేశారు. పాత గుట్టలో నిత్యారాధనలు కల్యాణోత్సవ పర్వాలు జరిగాయి. గురువారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఆదాయం 48,35,096.

# కాంట్రాక్టు పద్ధతిలో ఉద్యోగాల భర్తీ

**నల్గొండ జిల్లా బ్యూరో**

నల్గొండ జిల్లా ఫాస్ట్ ట్రాక్ సెషన్స్ కోర్టులోని కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకుగాను 2 సంవత్సరాలు కాంట్రాక్టు పద్ధతి పై సీనియర్ అసిస్టెంట్, స్టెనోగ్రాఫర్ గ్రేడ్ -3, టైపిస్టు, డ్రైవర్, ఆఫీస్ సబార్డినెట్ పోస్టులలో పనిచేసేందుకు అర్హులైన విశ్రాంతి పొందిన జుడీషియల్ ఉద్యోగులు, అలాగే ఇతర అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జ్ ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు జూన్ 7 సాయంత్రం 5 గంటలలోగా పూర్తి చేసిన దరఖాస్తులను ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి నల్గొండ పేరు మీదుగా సీల్డ్ కవర్లో లేదా కొరియర్ ద్వారా పంపించవచ్చని తెలిపారు. సీనియర్ అసిస్టెంట్ -1,సెనోగ్రాఫర్ గ్రేడ్- 3 ఒక పోస్టు, టైపిస్టు -2 పోస్టులు, డ్రైవర్-1 పోస్టు, ఆఫీస్ సబార్డినేట్-3 పోస్టులు ఖాళీగా ఉన్నాయని ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జ్ తెలిపారు.అభ్యర్థులు దరఖాస్తులను సీల్ కవర్ల ద్వారా మాత్రమే పంపించాలని, నేరుగా ఇచ్చే దరఖాస్తులు స్వీకరించబడవని స్పష్టం చేశారు. తెలంగాణ జ్యుడీషియల్ మినిస్టేరియల్ సర్వెంట్లుగా పనిచేసి విశ్రాంతి పొందిన వారైతే జూలై 1, 2024 నాటికి 65 సంవత్సరాలు లోపే ఉండాలని, తెలంగాణ జ్యూడిషియల్ మినిస్టీరియల్ సర్వీస్ లో పనిచేసిన వారు మాత్రమే అర్హులుగా ఉంటారని తెలిపారు. విశ్రాంతి పొందిన తెలంగాణ జ్యుడీషియల్ మినిస్టేరియల్ స్టాఫ్ అందుబాటులోని పక్షంలో ఇతర అభ్యర్థులను ఈ పోస్టులకు తీసుకోవడం జరుగుతుందని, వారికి జూలై 1, 2024 నాటికి 18 నుండి 34 సంవత్సరాలు లోపు వయసు ఉండాలని, ఎస్సీ, ఎస్టీ, ఈ డబ్ల్యు ఎస్ వారికి 5 సంవత్సరాల వయసు మినహాయింపు ఉంటుందని, దివ్యాంగులకు 10 సంవత్సరాల వయసు మినహాయింపు ఉంటుందని వెల్లడించారు. సీనియర్ అసిస్టెంట్ పోస్టుకు ఏదైనా గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుండి డిగ్రీ ఉండాలని, కంప్యూటర్ నైపుణ్యం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని, స్టేనోగ్రాఫర్ గ్రేడ్- 3 పోస్టుకు గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుండి డిగ్రీ ఉండి తెలంగాణ ప్రభుత్వం ద్వారా టెక్నికల్ ఎగ్జామినేషన్ ఇంగ్లీష్ హయ్యర్ గ్రేడ్ తప్పనిసరిగా పాస్ అయి ఉండాలని, పేర్కొన్నారు. టైపిస్టు పోస్టుకు బ్యాచులర్స్ డిగ్రీ తోపాటు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం టెక్నికల్ ఎగ్జామినేషన్ ద్వారా నిర్వహించిన ఇంగ్లీష్ టైప్ రైటింగ్ హైయర్ గ్రేడ్ ఉత్తీర్ణత లేదా తత్సవాన అర్హత కలిగి ఉండాలని తెలిపారు. డ్రైవర్ పోస్ట్ కు ఎస్ ఎస్ సి ఉత్తీర్ణులై తెలుగు, ఉర్దూ, హిందీ లేదా ఇంగ్లీష్ లలో రాయడం లేదా చదవడం వచ్చి ఉండాలని, లైట్ మోటార్ వెహికల్ డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని పేర్కొన్నారు. ఆఫీస్ సబార్డినెట్ పోస్టుకు 7 నుండి 10 వ తరగతి పాస్ అయి ఉండాలని, పదవ తరగతి కన్నా ఎక్కువ ఉన్నవారిని ఈ పోస్టులకు అనుమతించడం జరగదని స్పష్టం చేశారు. పైన పేర్కొన్న పోస్టులకు టైపు రైటింగ్ షార్ట్ హ్యాండ్ స్టెనోగ్రాఫర్ గ్రేడ్- 3 కి అలాగే టైప్ పోస్టులకు పరీక్ష ఉంటుందని, డ్రైవర్ పోస్ట్ కు డ్రైవింగ్ టెస్ట్ ఉంటుందని వెల్లడించారు. అభ్యర్థులు దరఖాస్తు తో పాటు, వారి విద్యార్థులకు సంబంధించిన ధ్రువీకరించిన కాపీలను, డేట్ అఫ్ బర్త్ సర్టిఫికేట్, కులం, దృవపత్రము, ఎంప్లాయిమెంట్ రిజిస్ట్రేషన్ కార్డు, లోకల్ నాన్ లోకల్ సర్టిఫికెట్, సొంత చిరునామా కలిగిన రిజిస్టర్ పోస్టు చేసేలా 30 రూపాయల స్టాంపులు అతికించిన కవర్‌ను జత చేసి జూన్ 7 సాయంత్రం 5 గంటలలోగా పంపించాలని, జూన్ 7 తర్వాత వచ్చిన దరఖాస్తులను ఎట్టి పరిస్థితులలో అనుమతించడం జరిగిందని స్పష్టం చేశారు.

### ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి

# గ్రామీణ కబడ్డీ క్రీడా పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్సీ



హాలియా, మేజర్‌న్యూస్ : అనుముల మండలం పరిధిలోని మదారిగూడెం గ్రామంలో గురువారం గ్రామ యువత ఆధ్వర్యంలో క్రీడా పోటీలను ఏర్పాటు చేయడం జరిగినది. ఇట్టి క్రీడా పోటీలను ప్రారంభం చేయడానికి ముఖ్యఅతిథిగా ఉమ్మడి నల్గొండ జిల్లా శాసనమండలి సభ్యులు ఎంసీ కోటిరెడ్డి హాజరైనారు. తదనంతరం వారు రిబ్బన్ కట్ చేసి క్రీడా పోటీలను ప్రారంభం చేశారు. ఈ కార్యక్రమంలో బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి, సీనియర్ నాయకులు రిక్కల ఇంద్రసేనారెడ్డి, ఎంపీపీ సుమతి పురుషోత్తం. పేరూరు దేవస్థాన కమిటీ చైర్మన్ రిక్కల కొండారెడ్డి, రిక్కల వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీ గౌరవ సలహాదారులు అల్లి పెద్దిరాజు యాదవ్, మండల కో ఆప్షన్ నెంబర్ మున్న, మాజీ సర్పంచ్ కుందారపు సైదులు, మార్కెట్ మాజీ డైరెక్టర్ ఆవుల సైదులు, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బొమ్ము సైదులు, గ్రామ పెద్దలు షేక్ రబ్బాని, రిక్కల రామకృష్ణా రెడ్డి, గ్రామ సీనియర్ క్రీడాకారుడు షేక్ సర్వర్, ఆవుల శ్రీనివాస్ యాదవ్, ఆవుల చంద్రశేఖర్ యాదవ్, రాము, గ్రామ యూత్ సభ్యులు, పెద్దలు కబడ్డీ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# నేరేడుచర్లలో శ్రీ కోదండ రామాలయంలో గణపతి పూజలు



నేరేడుచర్ల, మేజర్ న్యూస్ : నేరేడుచర్లలోని తహసిల్దార్ కార్యాలయం సమీపంలోని శ్రీ కోదండ రామాలయంలో గురువారం మండల పూజ మహెూత్సవాలను అంగరంగ వైభవంగా అత్యంత సాంప్రదాయ సిద్ధంగా భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు, గ్రామ పురోహితులు నెమ్మని వెంకటరమణ, ఆలయ పూజారి ఆశిష్‌ల ఆధ్వర్యంలో గోపూజ, గణపతి పూజ, నవగ్రహ ఆరాధన, పుణ్యాహ వాచనము సుగంధ ద్రవ్యాలతో జలాభిషేకం, ఏర్పాటుచేసిన ప్రత్యేక మండపంలో వేద మంత్రాలతో మూలమంత్ర సహిత సుదర్శన హెూమం నైవేద్య ప్రసాద వితరణ చేశారు, ఆలయ నిర్మాణానికి విరాళాలు ఇచ్చి సహకరించిన దాతలకు జ్ఞాపిక శాలువాలతో ఘనంగా సన్మానించారు, ఆలయం శంకుస్థాపన జరిపి 40 రోజులు పూర్తి అయిన సందర్భంగా నిర్వహించిన ఈ మహెూత్సవంలో గోపూజ, గణపతి పూజ అభిషేకాలు సుదర్శన హెూమలలతో వేదమంత్రాలతో ఆలయ ప్రాంగణం మారుమోగింది, పూజా కార్యక్రమాల్లో పాల్గొని తిలకించడానికి అధిక సంఖ్యలో భక్తులు రావడంతో ఆలయ పరిసర ప్రాంతం మొత్తం భక్తులతో నిండిపోయింది, ఆలయ ధర్మకర్త రాచకొండ రామచంద్రరావు, ఆలయ కమిటీ చైర్మన్ కొణతం సత్యనారాయణ రెడ్డి, రావులపల్లి ప్రసాద్ ,నాగండ్ల శ్రీధర్, రాచకొండ నాగ మాధవరావు, పులిజాల వెంకటరమణారావు,మురారి శెట్టి రమేష్, గోల్ల సుధాకర్, రాగిరెడ్డి గోపాల్ రెడ్డి, వై వెంకట్ రెడ్డి, జెట్టి వెంకన్న, మెట్టు వేణుగోపాల్ రెడ్డి,మానుకొండ మాధవరెడ్డి, కొణతం చిన్న లచ్చిరెడ్డి, పాల్వాయి గోపాలకృష్ణ, శివ, మర్రు శ్రీనివాసరావు, తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# హరిత ఎరువులతో అధిక దిగుబడులు

**- వ్యవసాయ విస్తరణ అధికారి మాధగోని నరసింహ గౌడ్**

**- గంగోరి గూడెం గ్రామంలో పత్తి విత్తనాలు కొనుగోలు పై అవగాహన సదస్సు**

**- నాణ్యమైన విత్తనాలను మాత్రమే కొనుగోలు చేయాలి**



మునుగోడు, మేజర్‌న్యూస్ : హరిత ఎరువులతో అధిక దిగుబడులు సాధించవచ్చునని పులిపల్పుల వ్యవసాయ విస్తరణ అధికారి మాధగోని నరసింహ గౌడ్ రైతులను సూచించారు. గురువారం మండలంలోని గంగోరిగూడెం గ్రామంలో హరిత ఎరువులైన జనుము, జీలుగా విత్తనాలపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. జనుము, జిలుగ విత్తనాలు వాడడం వలన భూమిలో పోషకాలు నిల్వ ఉండి మొక్క ఎదుగుదలకు తొందరగా దోహద పడుతుంది అన్నారు. ప్రతి రైతు వానాకాలం సీజన్‌లో హరిత ఎరువులను రాయితీపై తీసుకువెళ్ళి పొలం చల్లుకొని రసాయన ఎరువుల వాడకం తగ్గించుకోవాలన్నారు. ఒక్కసారి హరిత ఎరువులను వాడితే రైతులకు అవగాహన వస్తుంది అన్నారు. రసాయన ఎరువుల వాడకం వలన భూమిలో పోషకాలను మనమంతా మనమే పోషకాలను నశింప చేస్తున్నామన్నారు. రాయితీ పై ఇస్తున్న హరిత ఎరువులను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలపారు. హరిత ఎరువులు కావలసిన రైతులు మునుగోడు సహకార సంఘం నందు తమ పట్టాదారు పాసు పుస్తకం జీరాక్స్ కాఫీలను సమర్పించి తీసుకువెళ్ళనన్నారు.అనంతం ప్రస్తుత వానాకాలంలో పత్తి విత్తనాలు కొనుగోలు చేసే ముందు రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి రైతులకు అవగాహన కల్పించారు. ప్రతి రైతు విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు బిల్లులు కచ్చితంగా తీసుకోవాలన్నారు. తప్పనిసరిగా నాణ్యమైన విత్తనాలను మాత్రమే కొనుగోలు చేయాలన్నారు. ఏట్టి పరిస్థితిలోనూ లూజు విత్తనాలు కొనుగోలు చేయరాదని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం సీఈవో సుఖేందర్, రైతులు గోపగోని పాపయ్య, బాల రాజు శేఖర్, వెంక టయ్య, కిరణ్ రెడ్డి, యాదమ్మ, పద్మ, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.



# విద్యుత్ షాక్‌తో గేదె మృతి



శాలిగౌరారం, మేజర్‌న్యూస్ : విద్యుత్ షాక్‌తో గేదె మృతి చెందిన సంఘటన గురజాల గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. రైతు కోక వెంకటయ్య చెందిన గేదె కరెంట్ వైర్లు తగిలి గేదె మృతి చెందింది. దీంతో రూ.లక్ష విలువగల గేద చనిపోయిందంటూ రైతు కోక వెంకటయ్య రోధించాడు. తనది నిరుపేద కుటుంబమని ప్రభుత్వ నష్ట పరిహారం చెల్లించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

# గుర్తుతెలియని వ్యక్తి మృతి

## దర్యాప్తు చేస్తున్న చింతపల్లి పోలీసులు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలం లో చోటుచేసుకుంది. చింతపల్లి ఎస్ఐ బి.యాదయ్య తెలిపిన వివరాల ప్రకారం గురువారం సాయంత్రం 6:30 గంటల ప్రాంతంలో పోలేపల్లి రాంనగర్ గ్రామ శివారులో హైవే రోడ్డు వెంట గుర్తు తెలియని ఒక మగ వ్యక్తి సుమారు వయస్సు 45 నుంచి 50 సం.లు గల వ్యక్తి గత నెల రోజుల నుండి బిక్షాటన చేస్తూ అనారోగ్యంతో మరణిచినాడు. మరణించిన వ్యక్తి యొక్క కుడి చేతికి 6 వేళ్ళు కలవు. పోలేపల్లి రాంనగర్ గ్రామపంచాయతీ కారోబార్ మాడుగుల సైదులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చింతపల్లి ఎస్సై.బి. యాదయ్య తెలిపారు.

# అనాధశ్రమంలో అన్నదానం అభినందనీయం



మునగాల,మేజర్‌న్యూస్:మండల పరిధి లోని ముకుందాపురం ఇందిరా వృద్ధ అనాధాశ్రమంలో వృధ్దులకు అన్నదానం నిర్వహించడం అభినందనీయం అని పందిరి పౌండేషన్ అధ్యక్షులు పందిరి నాగి రెడ్డి అన్నారు.గురువారం అనాధశ్రమం లో దాత హైకోర్టు న్యాయవాది దాత నారపరాజు నరసింగరావు,ఉమా మహేశ్వరీ దంపతులు నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. మానవ సేవే మాధవ సేవ అని ఆనాధ వృద్దులకు మనం అండగా నిలవాలన్నారు.ఈ కార్యక్రమంలో పౌండేషన్ సెక్రటరీ ఇమ్మడి సతీష్ బాబు,గౌరవ సలహాదారులు ఎస్ఎస్‌రావు, సభ్యులు పనస నాగేశ్వరావు,ఇంద్రశేఖర్ రెడ్డి, శ్రీపాల్‌రెడ్డి, రామకృష్ణ, నాగరాజు, భవ్య సత్యసాయి సేవ దల్ సభ్యుడు ఎర్రపాటి రామకృష్ణ పాల్గొన్నారు.

## తప్పుడు వాల్యుయేషన్ వల్ల నష్టపోయిన

# విద్యార్దులకు ఇంటర్‌బోర్టు న్యాం చేయాలి

**– వస్తూవుల అబిలాష్**



భువనగిరి మేజర్‌న్యూస్ఃఇంటర్ ప్రశ్నపత్రాల వాల్యుయేషన్ తప్పులపై విచారణ జరించి,నష్టపోయిన విద్యార్దులకు ఇంటర్‌బోర్టు తగిన విధంగా న్యాయం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వస్తూవుల అభిలాష్ మరియు కార్యదర్శి ఉప్పల శాంతి కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.ఈ సందర్బంగా వారు మాటలాడుతు ఇంటర్మీడియట్ బోర్డు అధికారుల నిర్లక్ష్యంతో వేలాది మంది విద్యార్దులకు నష్టం వాటిల్లినదని తెల్పారు.మొదటి సంవత్సరంలో వచ్చిన మార్కులకు రెండవ సంవత్సరంలో వచ్చిన మార్కులకు చాలా తెడ ఉన్నదని తెల్పారు.తక్కువ మార్కులు వచ్చిన విద్యార్దులు తమ పేపర్లను రివాల్యుయేషన్‌కు తీసుకుంటే మార్కులు చూసి అవాక్కు అయినారని తెల్పారు.పేపర్లలో ఒక విదంగా మార్కులు ఉంటే ఆన్‌లైన్‌లో మరోక విధంగా మార్కులు వేసారని తెల్పారు.పేపర్లను ఇష్టానుసారంగా దిద్దారని తెల్పారు.ఉన్నత చదువులలో ఇంటర్ మార్కులు చాల కీలకం అని తెల్పారు.విద్యార్దులకు వెంటనే బోర్డు తగిన విధంగా న్యాయం చేయకపోతే అన్ని యూనియన్లను కలుపుకుని పెద్ద ఎత్తున్న విద్యార్దులతో కలసి పోరాటాలను నిర్వహిస్తామని తెల్పారు.

# ఈ మోరిని బాగు చేయండి

**– తాళ్లపల్లి చంద్రశేఖర్**



భువనగిరి, మేజర్‌న్యూస్ ః 2015వ సంవత్సరం నుండి ఈ మోరి ఇలానే ఉన్నది.ఎంత మంది అధికారులకు చెప్పిన, స్దానిక కౌన్సిలర్లకు చెప్పిన ఎవరు పట్టించుకోవడం లేదని హ్యూమన్‌రైట్స్ యాదాద్రిభువనగిరి జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి చంద్రశేఖర్ తెల్పారు. ఈ సందర్బంగా మాటలాడుతు 1వ వార్డు అర్బన్ కాలనీ ఫేస్ టు వివేరా హోటల్ వెనుకాల ఉన్న గుట్ట నుండి వర్షాకాలం పడిన నీరు కాలనీ ఇండ్ల మధ్యన నుండి రావడం తో గతంలో వచ్చే వాటర్‌ను అనుసందానం చేస్తు గతంలోని మున్సిపాల్ కమీషనర్ బాలాజీ కమీషనర్ మోరిని నిర్మించినారు.అప్పటి నుండి అ మోరి బాగోగలను అధికారులుగాని,సంబందిత వార్డు కౌన్సిలర్ గాని ఎన్ని సార్లు చెప్పిన పట్టించుకోలేదని వాపోయారు.బడ్జెట్ ఉంటే మున్సిపాల్ కౌన్సిల్‌లో తిర్మానం కాలేదని,తిర్మానం చేస్తే బడ్జేట్ లేదని కుంటిసాకులు చెప్పుతు కాలం గడుపుతున్నారే తప్పా,ప్రజల భాధలను పట్టించుకునే నాధుడు కరవైనారు.వర్షా కాలంలో వచ్చే నీటితో ఇండ్లలోకి వచ్చి గోడలు నానుతున్నాయని అవేదన వ్యక్త పరిచినారు.ఇప్పటికే 60 మీటర్ల వరకు పాడైపోయినదని తెల్పారు.ప్రస్తుత మున్సిపాల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు అయిన పట్టించుకుని బాగు చేయాలని కోరారు.

# మూఢత్వానికి పరాకాష్ట

భారతీయ జనతా పార్టీకి చెందిన భోపాల్ ఎంపీ సాధ్వీ ప్రజ్ఞాసింగ్ ఠాకూర్ మళ్లీ రెచ్చిపోయారు. అజ్ఞానాన్ని, అశాస్త్రీయతను, మూఢనమ్మకాలను, అబద్ధాలనూ ప్రచారం చేయడంలో పేరు గాంచిన ప్రజ్ఞాసింగ్ ఇప్పుడు చేతబడులపై పడ్డారు. ఇటీవల మరణించిన తమ పార్టీనేతలు అరుణ్‌జైట్లీ, సుష్మస్వరాజ్‌లు ప్రతిపక్షాలు చేసిన చేతబడుల కారణంగానే చనిపోయారని ఆమె శెలవిచ్చారు. సోమవారం భోపాల్‌లో జరిగిన జైట్లీ సంతాపసభలో ఆమె మాట్లాడుతూ ”మీరు నమ్మండి.. నమ్మకపోండి.. నేను చెప్పింది నిజం.. జరిగిందదే.. ప్రతిపక్షాల చేతబడుల కారణంగానే జైట్లీ, సుష్మలు మరణించారు’ అని స్పష్టం చేశారు. తాను పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో ఉండగానే ఓ సాధువు ”చెడుకాలం రాబోతున్నందున జాగ్రత్తగా ఉండాలని” హెచ్చరించారనీ, అయితే తాను ఆవిషయం మరచిపోయాననీ జైట్లీ, సుష్మ మరణాల తరువాత స్వామీజీ చెప్పిన సంగతి తనకు గుర్తుకొచ్చిందనీ ప్రజ్ఞా చెప్పుకొచ్చారు. ఇలాంటి అసత్యాలను, మూఢనమ్మకాలను ప్రచారం చేయడం ప్రజ్ఞాకు కొత్తేమీ కాదు. తన ఎన్నికల ప్రచార సమయంలోనే ఆమె ”మాలేగావ్ పేలుళ్ల కేసులో నన్ను అరెస్టు చేసిన ఏటీఎఫ్ చీఫ్ హేమంత్ కర్కరే నా శాపంతోనే మరణించారు” అన్నారు. ఆమె మాటలపై అప్పుడు దేశ వ్యాప్తంగా పెద్ద దుమారం రేగినా, ఆమె తీరు మాత్రం మారలేదు.. అయినా, ఇలా మూఢనమ్మకాలను ప్రచారం చేయడం, అందునా ఓ అత్యున్నత చట్టసభకు చెందిన ప్రజాప్రతినిధిగా ఈ ప్రచారం చేయడం రాజ్యాంగ వ్యతిరేకం, చట్టవిరుద్ధమని తెలిసినా బిజేపీ ఆమెపై ఎలాంటి చర్యా తీసుకోవడం లేదు. ప్రభుత్వం కూడా ఆమె నోటికి అడ్డుకట్ట వేయడం లేదు. పైపెచ్చు ప్రజ్ఞాసింగ్ సహచర ఎంపీ సాక్షి మహరాజ్ లాంటి వాళ్ళు ఆమెను బహిరంగంగా వెనకేసుకు వస్తున్నారు. ప్రోత్సహిస్తున్నారు. జేజేలు పలుకుతున్నారు.

ఈ మూఢత్వం కేవలం వ్యక్తులకు మాత్రమే పరిమితమైనది కాదు. వాస్తవానికి కమలనాథుల భావజాలమే అశాస్త్రీయతపై ఆధారపడినది. బీజేపీ ప్రచారం చేసే భావజాలంలో శాస్త్రీయత మచ్చుకైనా కనిపించదు. ఆ అశాస్త్రీయ భావజాలాన్ని మనస్ఫూర్తిగా నమ్ముతున్నారు కాబట్టే ప్రధాని మోడీ సైతం ”మనకు ప్లాస్టిక్ సర్జరీ పురాణకాలంలోనే ఉంది. కాబట్టే గణేశుడికి ఏనుగు తలను అద్భుతంగా అతికించడం జరిగింది” అని పబ్లిక్‌గా ప్రవచించారు. ఒక ప్రజాస్వామ్య దేశపు ప్రధాని ఇంత అశాస్త్రీయతను ప్రచారం చేయడాన్ని చూసి ప్రపంచమే విస్తుపోయింది. అయినా బీజేపీ మోడీనే వెనకేసుకు వచ్చింది. ఆ బాటనే నడుస్తోంది. సాక్షాత్తూ దేశ ప్రధానే అలా మాట్లాడటం చూసి ప్రజ్ఞాసింగ్ లాంటి వారు మరింతగా రెచ్చిపోతున్నారు. పచ్చి అబద్ధాలను, మూఢనమ్మకాలను ప్రచారంలో పెడుతున్నారు.

మూఢత్వాన్ని నమ్మడం మూర్ఖత్వం. మూఢత్వాన్ని ప్రచారం చేయడం నేరం. నేరస్వభావులు మాత్రమే ఈ పని చేస్తారు. ప్రజలను మూఢత్వంలో ముంచి మత మనుగడ సాగించుకునేందుకు ఆరాటపడతారు. ఇప్పుడు కమలనాథులు ఆపనే చేస్తున్నారు. అబద్ధాలతో, అభూత కల్పనలతో, అశాస్త్రీయతతో ప్రజలను మభ్యపెట్టి, మాయచేసి, ఆశపెట్టి, భయపెట్టి తమ వెనకాల సమీకరించుకుంటున్నారు. అలా సమీకరించుకున్న జనాన్ని ఓట్లుగా మార్చుకుని రాజ్యమేలుతున్నారు. పాలకులు ఎవరైనా హేతుబద్ధ భావజాలాన్ని ప్రచారం చేయాలని రాజ్యాంగం నిర్ధేశిస్తున్నా, మూఢ నమ్మకాలను ప్రచార చేయడం నేరమని చట్టం స్పష్టం చేస్తున్నా మోడీ నుంచి ప్రజ్ఞాసింగ్ వరకు కమలనాథులంతా ఎందుకిలా ప్రవర్తిస్తున్నారు. ఎందుకంటే ప్రజల దృూఎష్టిని, ఆలోచనలనూ ప్రక్కదారి పట్టించేందుకు. భారత ఆర్థిక వ్యవస్థను ప్రయివేట్, విదేశీ బహుళజాతి సంస్థల చేతుల్లో పెడుతున్న కారణంగా నేడు ప్రజలలో ఆకలి, అశాంతి పెరిగిపోతున్నాయి. ప్రజల ఆలోచనలను ఆవైపు నుంచి మళ్లించకుంటే వాళ్ళు తిరగబడడం ఖాయం. అప్పుడు మొదటికే మోసమొస్తుంది. ప్రజల ఆలోచనలను మొద్దుబార్చేందకు, దారితప్పించేందు మూఢత్వమే మేలైన మార్గం. అందుకే ఆ మార్గాన్ని ఎంచుకున్నారు.

అవును! ఇదంతా ఎవరో ప్రజ్ఞాసింగ్ లాంటి కొందరు వ్యక్తులు చేస్తున్న నేరం కాదు. ఇదొక వ్యవస్థీకృూఎత నేరం. చాలా పద్ధతిగా, పకడ్బందీగా, జాగ్రత్తగా, సంస్థాగతంగా చేస్తున్న వ్యవస్థీకృూఎతం నేరం. ఇందులో ప్రజ్ఞా సింగ్ లాంటి వాళ్ళు తెరముందటి పాత్రధారులు. ఇలాంటి సుశిక్షుతులైన పాత్రధారులు ఇప్పుడు మన దేశంలో తెరముందు, వెనుక లక్షల మంది ఉన్నారు. వీరి చేతుల్లోనే ప్రజలల్లో శాస్త్రీయ, హేతువాద భావజాలన్ని పెంచి, వారిముందు వెలుగు దారులు పరవాలని ప్రయత్నిస్తున్న కల్బుర్గీ, దబోద్కర్ లాంటి మానవతా మూర్తులు దారుణంగా చంపబడుతున్నారు.

శాస్త్రీయతకు, హేతువుకు తమ భావజాలం చుక్కెదురని, ప్రజలు మూఢత్వాన్ని వీడితే తాము మనుగడ సాగించడం అసాధ్యమనీ కమలనాథులకు, వారి సోదరులైన సంఘ్ పరివార్ శక్తులకూ మాబాగా తెలుసు. కాబట్టే, అనుక్షణం ప్రజలను మూఢత్వంలో ముంచేందుకు ప్రయత్నిస్తున్నారు. వీరిని ఎదుర్కోకుంటే, ప్రజలనుంచి వీరిని వేరు చేయకుంటే ఈ దేశం చీకటి యుగంలోకి తిరిగి పయనిచడం తథ్యం. ఈ నేపథ్యంలో ఈ ప్రజా వ్యతిరేక శక్తులను ప్రతి చోట, ప్రతిఘటించడం ప్రగతిశీల శాస్త్రీయ శక్తుల కర్తవ్యం. కేంద్రంలో ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్‌షాల రాజకీయ విన్యాసాలు ఆందోళనకరం. ప్రజా పరిపాలనను గాలికొదిలేసి, కార్పొరేట్లకు మద్దతునివ్వడం, వారి అడుగులకు మడుగులొత్తుతూ రూపొందించిన చట్టాలను యిష్టారాజ్యంగా రద్దుచేస్తూ రాజకీయకద్రకు శ్రీకారం చుట్టారు. ప్రజల భావోద్వేగాలతో ఆటలాడుతూ ప్రమాదకర చర్యలకు పూనుకుంటున్న వైనానికి, ప్రస్తుతం దేశంలో చోటుచేసుకుంటున్న రాజకీయ పరిణామాలే ప్రత్యక్ష సాక్ష్యం. మతం పేర సామాన్య ప్రజల మధ్య విభేదాలు సృూఎష్టించి, విభజించి పాలించే బ్రిటిష్ రూల్‌ను కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్నది. తెలుగు రాష్ట్రాల పాలకపార్టీలు ఈ ప్రమాదాన్ని గుర్తించకపోవడం చాలా బాధాకరం. ముఖ్యంగా టీఆర్ఎస్ విషయానికొస్తే, ఎన్నికల ముందు ఒకలా, తర్వాత మరోలా వ్యవహరిస్తున్నది. దేశానికి ప్రమాదకర శక్తులు బీజేపీ, కాంగ్రెస్‌లేనని చెప్పిన టీఆర్ఎస్ స్వరంలో మార్పు స్పష్టంగా వినిపిస్తున్నది. కేంద్రంలోని బీజేపీ సర్కార్ రాష్ట్రాల హక్కులు, అధికారాలను సైతం తనకు దఖలు పరుచుకునే ప్రయత్నంలో అనేక చట్టాలను ఏకపక్షంగా రద్దుచేసింది.

ప్రత్యేక ప్యాకేజీ కోరుతున్న తెలంగాణతోపాటు ప్రత్యేక హోదా ఆశిస్తున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు పార్లమెంటులో కాశ్మీర్‌కు స్వయం ప్రతిపత్తి కల్పిస్తున్న 370 ఆర్టికల్‌ను ఎత్తేయడానికి మోడీ సర్కారుకు తోడ్పడ్డాయి. తద్వారా తాము కూర్చున్న కొమ్మను తాము నరుక్కోవడమే అయ్యింది. ఇలా అనేక ప్రజా వ్యతిరేక బిల్లులు, రాష్ట్రాల హక్కులను హరించే చర్యలకు బీజేపీ ప్రభుత్వానికి పార్లమెంటులో తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు రెండూ మద్దతునిచ్చాయి. ప్రధానంగా సమాచార హక్కు చట్టం కోరలు పీకేసీ, తాము ఆడిందే ఆటా పాడిందే పాటగా ప్రభుత్వాన్ని నడపాలని భావించారు మోడీ, షా ద్వయం. టీఆర్ఎస్, వైసీపీల మద్దతును కూడగట్టుకుని ప్రజావంచకంగా వ్యవహరించారు.

సూర్య



# మహిళా శిశు సంక్షేమం పై సమీక్ష నిర్వహించిన కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి

## – అంగన్వాడీ సెంటర్లో నాణ్యమైన విద్య అందేలా చూడాలి

## – కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి చింతపల్లి జడ్పీటిసి



చింతపల్లి, మేజర్‌న్యూస్ : మహిళా శిశు సంక్షేమం పై నల్లగొండ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ చింతపల్లి జడ్పీటిసి కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. గురువారం నల్లగొండ జిల్లా పరిషత్ కార్యాలయంలో 5వ స్థాయి సంఘం సమావేశంలో నల్లగొండ జిల్లా మహిళ శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ చింతపల్లి జడ్పీటిసి కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి అంగన్వాడీ సెంటర్ లో ప్రీ ప్రైమరీ పాఠశాలలకు ధీటుగా ఉండాలని ఆమె అన్నారు. అంగన్వాడీ భవనాలను ఆధునికరంగా సుందరంగా నిర్మించాలన్నారు. బాల బాలికలకు గర్భిణీలకు, బాలింతలకు పౌష్టికాహారం ప్రతి ఒక్కరికి అందేలా చూడాలని ఆమె అన్నారు. గ్రామాలలో భ్రూణ హత్యలు జరగకుండా ప్రతి ఒక్కరు చర్యలు తీసుకోవాలని అన్నారు. మహిళా బాల్య వివాహాలు అరికట్టేందుకు చర్యలు తీసుకోని గ్రామాలలో మరియు జిల్లా పరిషత్ పాఠశాలలో బాల్య వివాహాల మీద అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని ఆమె అన్నారు. శిశు గృహాలో ఉన్న శిశువులను ఆరోగ్యంగా ఉండేలా సంరక్షణ బాధ్యత తీసుకోవాలని అన్నారు. బాల అమృతం సరైన సమయంలో ఇచ్చి వారి ఎదుగుదలకు అధికారులు సహకరించాలని కోరారు. గర్భిణీలకు బాలింతలకు పౌష్టికాహారం ప్రతి ఒక్కరికి అందేలా చూడాలని కోరారు. మహిళల సంక్షేమ కోసం ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు అందేలా చూడాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో సి.ఇ.ఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, డిడబ్ల్యువో సక్కుబాయి, జడ్పిటిసి ఇరుగు మంగమ్మ, ధనావత్ భారతినాయక్, బుజ్జి, సి.డి.పి.ఓలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు పత్తి విత్తనాలు కొనుగోలులో జాగ్రత్తలు తప్పనిసరి

## మండల వ్యవసాయ అధికారి పి.శ్రావణ కుమారి



చింతపల్లి, మేజర్‌న్యూస్ : రైతులు పత్తి విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు తగిన జాగ్రత్తలు పాటించాలని మండల వ్యవసాయ అధికారి పి.శ్రావణ కుమారి సూచించారు. చింతపల్లి మండల పరిధిలోని హొమంతాలపల్లి, ధైర్యపురి తండా, దేన్య తండా, కుర్మేడు, వర్కాల గ్రామపంచాయతీ రైతులతో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. ప్రభుత్వ నుంచి లైసెన్స్ పొందిన దుకాణాల నుంచి విత్తనాలు కొనుగోలు చేయాలని, బిల్లు తప్పకుండా తీసుకోవాలని రైతులకు సూచించడం జరిగింది. అదేవిధంగా రైతులు విధిగా సర్వేనెంబర్ వారీగా పంట నమోదు చేసుకోవాలని సూచించడం జరిగింది. రైతులు విత్తన కొనుగోలులో విచారణలు, సలహాల కొసం హెల్ప్ లైన్ నెంబర్‌ను (7288800023) సద్విని యోగం చేసుకోవాలని రైతులకు సూచించడం జరిగింది. కార్యక్రమంలో ఆయా క్లస్టర్లల ఏ ఈఓలు అరుణ, నర్సింహా, మధు, మాధురి, మౌనిక పాల్గొన్నారు.

# సాయి మందిరంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు

## సాయి నామస్మరణలతో మారుమోగిన సాయి సన్నిధి పరిసరాలు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి సాయి సన్నిధి గురువారం సందర్భంగా మందిరాన్ని పూలతో ప్రత్యేకంగా అలంకరించారు. అ దత్తాత్రేయ స్వామి అవతారమైన సాయిబాబాకు ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. వేలాది మంది దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వచ్చిన భక్తులకు తీర్థప్రసాదులతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. బాబా దర్శనం అనంతరం గోశాలను దర్శించుకున్నారు. సాయిబాబా ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు సకల సౌకర్యాలు కల్పించారు. గురువారం సందర్భంగా జిల్లాల, గ్రామాల నుంచి బాబాని దర్శించుకున్నారు. విద్యార్థులకు సెలవులు రావడంతో బాబా గుడి భక్తులతో పోటెత్తింది.

# జూన్ 1న విష్ణు పుష్కరిణి చెంత గల ఆంజనేయ స్వామి వారి జయంతి మహోత్సవములు



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానం శ్రీ హనుమాన్ జయంతి పురస్కరించుకొని ఈ క్షేత్రమునకు క్షేత్ర పాలకుడైన శ్రీ ఆంజనేయ స్వామి వారి జయంతి మహోత్సవములు తేదీ. 1-06-2024 శనివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12:30 నిమిషముల వరకు శ్రీ స్వామివారి ప్రధానాలయం, పాతగుట్ట గుండం నందు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయం నందు విష్ణు పుష్కరిణి నందుగల శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయం నందు అష్టోత్తర శతమన్య సూక్త పారాయణములచే అభిషేకము మరియు లక్ష తమలపాకులచే అర్చన మహా నివేదన మొదలగు పూజాదికములు నిర్వహించబడును శ్రీ స్వామి వారి జయంతి మహోత్సవములలో భక్తులందరూ పాల్గొనుటకు గాను విష్ణు పుష్కరిణి చెంత గల ఆంజనేయ స్వామి వారి ఆలయం నందు నిర్వహించే లక్ష తమలపాకుల అర్చనలో పాల్గొను దంపతులు 516/- టికెట్ నిర్వహించబడినది.

# శ్రీ ఉమామహేశ్వర దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన డాక్టర్ వంగపల్లి



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : మహబూబ్ నగర్ జిల్లా అచ్చంపేట మండలం రంగాపూర్ గ్రామ పంచాయతీలో నల్లమల అడవీ ప్రాంతంలో ఉన్న ప్రముఖ పుణ్యక్షేత్రం ఉమా మహేశ్వరంలో ప్రముఖ ఆధ్యాత్మిక డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి గురువారం ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ వంగపల్లి మాట్లాడుతూ శివుడు పార్వతీదేవితో కొలువు దీరిన ప్రాంతంగా ఇది ప్రఖ్యాతి చెందిందనీ ఈ దేవాలయం కొండలో మిళితమై ఉండి సంవత్సరం మంతా కూడా నీరు కొండలో నుండి ఎప్పటికి సజీవ జలంలా జాలువారుతూ ఉండటం సహజ సిద్ధమైన ప్రకృతి ఒడిలో నుండి వచ్చిన స్వచ్ఛమైన పవిత్ర శైవక్షేత్రాలలో ఒకటనీ ఈ దేవాలయానికి రావడం ప్రత్యేక పూజల పాల్గొనడం మా పూర్వ జన్మ సుకృతమని తెలిపారు.

# అన్నదానం అన్నిదానాల్లో కంటే గొప్పది

## హాజరైన అడ్వకేట్ మేకల వెంకట్రావు, ప్రమీల






కోదాడ, మేజర్ న్యూస్ : అన్నదానం అన్నిదానాల్లో కంటే గొప్పదని టీపీసీసీ డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రాధాకృష్ణమూర్తి అన్నారు. మండలంలోని నల్లబండగూడెం సాయి మందిరంలో స్థానిక అడ్వకేట్ మేకల వెంకట్రావు, ప్రమీల దంపతుల కుమార్తె, ఎన్ఆర్ఐ సూదిరెడ్డి నవీన్ కుమార్, దివ్య ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. వంగవీటి రామారావు, ఆలయ కమిటీ చైర్మన్ నల్లపాటి నరసింహారావు, మాజీ సర్పంచ్ పైడిమర్రి సత్తిబాబు, చంద్రకళ, సుజాత, సంగీత, అర్చకులు సాయి శర్మ, భక్తులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్యశాలల్లో మెరుగైన వైద్య సేవలు అందించాలి

నడిగూడేం,మేజర్‌న్యూస్:ప్రభుత్వ వైద్యశాలల్లో మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కోటా చలం అన్నారు. గురువారెం నడిగూడేం మండల కేంద్రం లోని ప్రభుత్వ వైద్యశాల లో సిబ్బంది తో నిర్వహించిన సమీక్షా సమావేశం లో ఆయన మాట్లాడారు. వైద్యశాల లో గర్భిణీలకు మెరుగైన వైద్య సేవలు అందించి సాధారణ కాన్పులు జరిగే విధంగా చూడాలన్నారు. వైద్యశాల లో రోగులకు వసతులతో పాటు రక్త పరీక్షలు నిర్వహించేందు కు ల్యాబ్ టెక్నీషియన్ ను నియామకం చేస్తున్నట్లు చెప్పారు. వైద్యశాల సూపరిన్‌డెంట్ డాక్టర్ విద్యాసాగర్ మాట్లాడుతూ వైద్యశాల లో ఖాలీగా ఉన్న సీనియర్ అసిస్టెంట్, ఫార్మసిస్టు పోస్టులను భర్తీ చేసయాలని కోరారు. ఈసమావేశం లో జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ వెంకట రమణ, ప్రొగ్రాం అధికారి డాక్టర్ జి చంద్రశేఖర్, జిల్లా మీడియా అశధికారి ఏఅంజయ్య గౌడ్, జాతీయ ఆరోగ్య మిషన్ జిల్లా ప్రొగ్రామ్ అధికారి జి కిరణ్ కుమార్ సిబ్బంది ఉన్నారు.



# ఘనంగా సీఐటీయూ వేడుకలు



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : సిఐటియు 54వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సిఐటియు నలగొండ పట్టణ సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో సిఐటియు జెండా విష్కరణ కేక్ కటింగ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ, జిల్లా సహాయ కార్యదర్శి దండేపల్లి సత్తయ్య, జిల్లా కమిటీ సభ్యులు అద్దంకి నరసింహ, సలివోజు సైదాచారి, గంజి నాగరాజు, కత్తుల యాదయ్య, చెరుపల్లి నిరంజన్, రావుల రవికుమార్, హమాలి యూనియన్ అధ్యక్షులు ఆవురేష్ మారయ్య, కార్యదర్శి కాడింగు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

**భువనగిరి :** కార్మిక వర్గ ఐక్యత లక్ష్యంగా సిఐటియు ర్పాడినదని దాసరి పాండు



తెల్పారు. ఈ సందర్బంగా సిఐటియు ఏర్పడి 54 సంవత్సరాలు అవుతున్న సందర్బంగా ఘనంగా భువనగిరి పట్టణంలో వేడుకలను నిర్వహించారు.సిఐటియు అనుబంద యూనియన్స్,హమాలీ భవన నిర్మాణం,గ్రామపంచాయితి ,మున్సిపాల్ తలదితర రంగాల కార్యలయాల ముందు సిఐటియు జెండాలను ఎగరవేసినారు. అనంతరం పాండు మాటలాడుతు సిఐటియు 1970వ సంవత్సరంలో ఏర్పాటి ఆనాటి నుండి నేటి వరకు దేశంలో ఉన్న కార్మిక వర్గాన్ని ఏకతాటిపైన నిలబెడుతు, పెట్టుబడిదారి విధనాన్నికి వ్యతిరేఖంగా అనేక పోరాటాలను నిర్వహించారు.అందులె అనేక విజయాలను సాధించారు.కార్మికుల శ్రమకు తగ్గ ఫలితంలను సాధించారు. పని గంటలను కూడ తగ్గించారు పోరాటాల వలన.కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలను తోలగించి,నూతన కార్మిక చట్టం అంటే పెట్టుబడిదారులకు అనుకులంగా చట్టాలను తీసుకు వస్తున్నారని,వాటిని ప్రతిఘటించాల్సిన అవసరం ఏంతైన ఉన్నది అని తెల్పారు.పెట్టుబడుదారులు,యాజమాన్యాలు సులువుగా వ్యాపారం చేసుకుని సంపదను ప్రోగు చేసుకునే విధంగా చట్టలను తయారు చేస్తున్నారని తెల్పారు.కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయడంలో మరియు పని గంటలు 8 గంటలను అమలు చేయడంలో ప్రభుత్వాలు విఫలం చెందినాయని తెల్పారు.అందుకు కార్మికలోకం పోరాటాలకు సిద్దం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమములో మాయ కృష్ణ,బందెల ఎల్లయ్య,రామచందర్,కొండల్,యాదగిరి తదితరులు పాల్గోన్నారు.

### ఆగ్రో రైతు సేవ కేంద్రం ఆధ్వర్యంలో

# వ్యవసాయ సహాయ సంచాలకులు డి.ఎల్లయ్య రైతులకు అవగాహన

చండూర్, మేజర్‌న్యూస్ : మునుగోడు వ్యవసాయ సహాయ సంచాలకులు డి.ఎల్లయ్య, మండల వ్యవసాయ అధికారి రేవతి ఆధ్వర్యంలో ఆగ్రో రైతు సేవా కేంద్రం చండూర్ కి వచ్చిన పచ్చిరొట్టె ఎరువుల విత్తనాలను రైతులకు పంపిణి




చేసారు ఈ సందర్బంగా డి.ఎల్లయ్య మాట్లాడుతూ ఈ వానాకాలం సీజన్‌కి మునుగోడు వ్యవసాయ డివిజన్ పరిధిలో పచ్చిరొట్టె ఎరువులు అయిన జీలుగ మొదటి దఫాలో మునుగోడు మండలానికి 30 క్వింటాలు, చండూర్‌కి 40 క్వింటాలు నాంపల్లికి 18 క్వింటాలు రెండవ దఫాలో జీలుగ మునుగోడు మండలానికి 19.80 క్వింటాలు వచ్చాయని మరియు జనుము మునుగోడుకి 20 క్వింటాలు చండూర్‌కి 10క్వింటాలు వచ్చాయి. కావలసిన రైతులు భూమి పాసుపుస్తకం, ఆధార్ కార్డు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారికి ఇచ్చి సబ్సిడీ విత్తనాలు పొందగలరని తెలియజేశారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలోని జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయంలో జిల్లా రైతుల కోసం జిల్లా సీడ్ సెల్ (సెల్ నెంబర్ 7288894509)ను ఏర్పాటు చేసినట్టు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎ.ఓ టెక్నికల్ మల్లేష్, ఎ.ఈ ఓ నాగార్జున, రైతులు పాల్గొన్నారు.

# వైద్య ఖర్చులకు అర్థిక సహాయం చేసిన పెంబళ్ళ జానయ్య



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని చీకటి మామిడి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన జీడిమెడ్ల శివ రోడ్ ప్రమాదానికి గురై గత నెల రోజులుగా నల్లగొండ జిల్లా కేంద్రంలో ఐకాన్ హాస్పిటల్ చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు పెంబల్ల జానయ్య గురువారం బిజేపీ నాయకులతో కలిసి చికిత్స పొందుతున్న జీడిమెడ్ల శివను పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకొని తన వంతుగా రూ. 5000 ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర నాయకులు మాదగోని నరేందర్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి అక్కెనపల్లి సతీష్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు కర్నాటి శేఖర్ గౌడ్, దళిత మోర్చా మండల అధ్యక్షులు పందుల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ అనుమతి పొందిన విత్తనాలను మాత్రమే రైతులకు విక్రయించాలి

### - విత్తనాలు కొన్న ప్రతీ రైతుకు రశీదు ఇవ్వాలి

### - ఏడిఏ ఆర్.శ్రీలక్ష్మి



కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : రైతులకు అన్ని అనుమతులు పొంది, ప్రభుత్వ గుర్తింపు పొందిన విత్తనాలను మాత్రమే అందించాలని దేవరకొండ ఏడిఏ ఆర్ శ్రీలక్ష్మి అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో దేవరకొండ డివిజన్ పరిధిలోని కొండ మల్లేపల్లి, పెద్దఅడిశర్లపల్లి మండలాల పరిధిలోని విత్తన విక్రయ డీలర్లకు అవగాహన కార్యక్రమాన్ని గురువారం కొల్ముంతల్ పహాడ్ రైతు వేదికలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విత్తనాలు కొనుగోలు చేసిన ప్రతి రైతుకు రసీదు ఇవ్వాలని సూచించారు .గుర్తింపు లేని విడిగా ఉన్న విత్తనాలను అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ గుర్తింపు పొందిన అన్ని కంపెనీల విత్తనాలు మంచివేనని కొన్ని కంపెనీల కోసం రైతులు ఎగబడి సమయం, డబ్బులు వృధా చేసుకోవద్దని సూచించారు. గ్రామాలలో విక్రయించే పత్తి విత్తనాలను తీసుకొని మోసపోవద్దని సూచించారు .రైతులకు ప్రభుత్వం నుండి అందేటటువంటి ఏ సబ్సిడీలు పొందాలన్నా వ్యవసాయ అధికారుల సూచనల మేరకు పంటలు వేయాలని సూచించారు. వేసిన పంటలను వ్యవసాయ విస్తరణాధికారి ద్వారా నమోదు చేయించుకోవాలని సూచించారు. ఇప్పటికే గ్రామాలలో రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏవోలు ఎస్ వెంకన్న, పాండు, ఏఈఓ సర్దార్, డీలర్లు ఆకుతోట వెంకటేశ్వర్లు, వీరగంధం ఆంజనేయులు, తేరట్‌పల్లి విటల్, రమేష్, శ్రీనివాస్, శోభన్ బాబు, అంజిరెడ్డి, పరమేష్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# పత్తి విత్తనాలను బ్లాకులో రసీదు లేకుండా అమ్మకం చేసిన షాపులని సీజ్ చేస్తాం

### సిఐ శ్రీనివాస్



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : పత్తి విత్తనాలను బ్లాకులో రసీదు లేకుండా రైతులకు అమ్మకం చేసిన షాపులను సీజ్ చేస్తామని ఇన్స్‌పెక్టర్ డి.శ్రీనివాస్ షాప్ యజమానులను హెచ్చరించారు. గురువారం మండల కేంద్రంలోని విత్తన విక్రయ దుకాణాల తనిఖీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడినారు. రైతులకు నాణ్యమైన విత్తనాలను అమ్మాలని వారికి రసీదులను ఇవ్వాలని లేనిచో పత్తి విత్తనాల షాపులపై చట్టరీత్య చర్యలు తీసుకుంటామని అన్నారు. అమ్మే విత్తనాల వివరాలు వ్యవసాయ శాఖ అధికారులకు ఎప్పటికప్పుడు తెలియజేయాలని, పురుగుల మందుల విషయంలో కాలం చెల్లిన వాటిని అమ్మకూడదని అన్నారు. వీరి వెంట ఏవో బాలకృష్ణ, ఎస్ఐ ఏడుకొండలు గలరు.

# విత్తన కొనుగోలులో జాగ్రత్త

### మండల వ్యవసాయ విస్తరణ అధికారి ఏ.నర్సింహా



చింతపల్లి, మేజర్‌న్యూస్ : రైతులు పత్తి విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు తగిన జాగ్రత్తలు పాటించాలని మండల వ్యవసాయ విస్తరణ అధికారి ఏ. నరసింహ అన్నారు..చింతపల్లి మండల పరిధిలోని వర్కాల గ్రామంలో రైతులతో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో వ్యవసాయ అధికారి రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. ప్రభుత్వ నుంచి లైసెన్స్ పొందిన దుకాణాల నుంచి విత్తనాలు కొనుగోలు చేయాలని, బిల్లు తప్పకుండా తీసుకోవాలని, నకిలీ విత్తనాలు, గడుముసిన విత్తనాలు కొనుగోలు చేయవద్దని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఆంజనేయ స్వామి దేవాలయ 14వ వార్షికోత్సవ వేడుకలు



హాలియా, మేజర్‌న్యూస్ : నల్గొండ జిల్లా అనుమల మండలం నాయుడుపాలెం గ్రామం నందు పబ్బతి ఆంజనేయస్వామి దేవాలయ 14వ వార్షికోత్సవం సందర్భంగా వేడుకలలో పాల్గొని, స్వామివారిని దర్శించుకొని, గ్రామ పరిసర ప్రాంత ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన నల్గొండ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గౌని రాజా రమేష్ యాదవ్. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ కిరణ్, మాజీ ఎంపిటిసి సర్ధార్, గౌతమ్ శక్రు, విశ్వేశర రావు, రాజశేఖర్, మహేష్, శ్రీకాంత్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# తలసేమియా వ్యాదిగ్రస్థులు ఉచిత వైద్య సేవలను వినియోగించుకోవాలి

- తలసేమియాతో దేశంలో రోజుకు 12000 వేల మరణాలు
- మరణాల రేటు తగ్గించేందుకు యువత ముందుకు రావాలి.
- మదర్ థెరిసా చారిటబుల్ సొసైటీ అధ్యక్షులు చేవూరి శంకర్




ఆల్వాల్, మేజర్ న్యూస్ : తలసేమియా వ్యాధితో బాధపడుతున్న వారు, వివిధ స్వచ్ఛందా సంస్థలు నివుణులైన వైద్యులచే అందించే ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని మదర్ థెరిసా చారిటబుల్ సొసైటీ అధ్యక్షులు చెవూరి శంకర్ పిలువునిచ్చారు. ఈ మేరకు గురువారం బషీరబాగ్ లో మాట్లాడుతూ దేశం లో వైద్య పరంగా వింత వింత వ్యాదులు డాక్టర్లకు సవాల్లు విసురుతున్నాయి. డాక్టర్లు ఆ సవాళ్లకు దీటుగా పరిష్కారాలు చూవుతూనే ఉన్నారు. ప్రస్తుతం మన దేశం లో తలసేమియా వ్యాధి భారిన పడి సుమారు 12000మంది దేశ వ్యాప్తంగా మరణిస్తున్నార న్నారు. తలసేమియా భాదితులకు విద్యానగర్, రెడ్ క్రాస్ సొసైటీ వారు ఉచితంగా, రక్తం, మందులు, ఉచిత ఒరేయూనా సౌకర్యం, భోజన వసతి కల్పిస్తున్నారని పెర్కిన్నారు. ఇంత పెద్ద సంఖ్యలో ప్రలు ఈ వ్యాధికి భలి అవ్వడం ఆందోళన కలిగిస్తున్న విషయం అన్నారు. ఈ మరణాల రేటు తగ్గాలంటే యువత ఉచిత వైద్య న్ని సద్వినియోగం చేసుకునేందుకు ముందుకు రావాలని పిలువునిచ్చారు. అంతేకాదు ఆరోగ్యావంతులైన యువత ముందుకు వచ్చి రక్త దానాలను చేయాలని కోరారు. బి. పి., షుగర్, వ్యాకసిన్ వేసుకున్నా వారుకూడా రక్తదానం చేయవచ్చని అన్నారు. థైరాయిడ్, అస్తమా ఉన్నవారు మాత్రం రక్తదానం చెయ్యటానికి విలులేదని వివరించారు. ఈ సందర్భంగా రాజభవన్ నుండి వచ్చిన ప్రశంషా పత్రాలను డా. ఎమ్. ఉమాపతి, రామ్ ప్రసాద్, రక్తదానం చేసిన దాతలకు అందజేశారు. రక్తం కావాలనుకొనే తలసేమియా భాధపడుతున్నా వారు 9885123131ఫోన్. నంబర్ కు ఫోన్ చేసి సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి, డాక్టర్ శ్రీనివాస్, సుమన్, చైతన్య, వైద్యబృాఎందం సొసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర గీతంలో పాపన్నకు సముచిత స్థానం ఉంటుంది

## గేయ రచయిత అందెశ్రీతో గౌడ నేత అంబాల నారాయణ గౌడ్ సమాలోచన

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : జయ జయహే గేయంలో సర్వాయి పాపన్న గౌడ్, సమ్మక్క సారలమ్మలకు సముచిత గౌరవం కల్పిస్తానని గేయ రచయిత కవి అందెశ్రీ తమ ఆత్మీయ కలయికలో అన్నట్లు గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు అంబాల నారాయణ గౌడ్ పేర్కొన్నారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం, రాష్ట్ర గీతం ఆవిష్కరణ జరగనున్న నేపథ్యంలో ఇరువురు కలుసుకొని గురువారం సుదీర్ఘ చర్చలు జరిపినట్లుగా తెలిపారు. ఈ సందర్భంగా అందెశ్రీ తనతో మాట్లాడుతూ... పాపన్న వుట్టిన నేలన, తను కదలాడిన అడుగు జాడల దూలిలో తిరగాడిన తను, జయ జయహే గీతములో పాపన్న ఎలా మరుస్తానని అన్నట్లు



చెప్పారు. ఈ గీతంలో పాపన్నకు సముచిత స్థానం ఉంటుందని స్పష్టం చేశారని అన్నారు. పాపన్న చరిత్రను తన చిన్నతనంలోనే శారద కల్ల కళాకారులు ఆడి పాడే పాటను తనుపాడే వాడినని అందెశ్రీ అన్నట్లు చెప్పారు. బైరాన్ పల్లె , పాపన్న పోరాడి తిరగాడిన ఉసునాబాధ్ సర్వాయిపేట, ఈ రెండు నేను వుట్టిన నేల పొలిమేరలే అన్నట్లు తెలిపారు అన్నారు పాపన్న తల నరికిన నేలలో వుట్టిన తను ఆయన పోరాట పట్టిమను అనువణువున తెలిసిన వాడినన్నట్లు చెప్పారన్నారు. కనుక జయ జయహే తెలంగాణ గీతంలో పాపన్నకు సముచిత స్థానం తప్పక ఉంటుందని అందెశ్రీ తెలిపి నట్లు అంబాల నారాయణ గౌడ్ వెల్లడించారు.

# తెలంగాణ దశాబ్ది ఉత్సవాల కానుకగా పెన్షనర్ల చిరకాల వాంఛను నెరవేర్చాలి

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : తెలంగాణ దశాబ్ది ఉత్సవాల కానుకగా ఉద్యోగులకు కేటాయించిన ఇళ్ల స్థలాల పంపిణీకి నిర్ణయం తీసుకుని 33 ఏళ్ల ఉద్యోగులు, పెన్షనర్ల చిరకాల వాంఛను నెరవేర్చాలని తెలంగాణ ప్రభుత్వ పెన్షనర్ల సంఘం రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వ పెన్షనర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కనకం కొమరెల్లి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తూము అశోక్ రెడ్డి, రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి గోట్ల సూర్యకళ,ఉపాధ్యక్షుడు ఎస్.వేణుగోపాల స్వామి , కోశాధికారి రామనాధం చెట్టి, సంయుక్త కార్యదర్శి జె . ఝాన్సీ రాణి తదితరులు విలేకరులతో మాట్లాడారు. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం గోపన్ పల్లిలో ఉద్యోగులకు గతంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కేటాయించిన ఇళ్ల స్థలాల పంపిణీకి గత బీఆర్ఎస్ ప్రభుత్వం తీవ్ర జాప్యం చేసిందని గుర్తు చేశారు .దీని వల్ల ఉద్యోగులు, పెన్షనర్లు తీవ్ర మానసిక ఆందోళనకు గురయ్యారని వివరించారు. ఇళ్ల కోసం ఎదురు చూసి అనేక మంది పెన్షనర్లు చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం జాప్యాన్ని నివారించి బీటీఎన్జీఓ గచ్చిబౌలి మాక్స్ హౌసింగ్ సొసైటీకి స్థలాలు కేటాయించేందుకు చర్యలు తీసుకుని తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలకు కానుకగా ఇవ్వాలని విన్నవించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కేవలం నెల రోజుల్లోనే ఇళ్ల స్థలాలు కేటాయిస్తామని తెలంగాణ ఉద్యమ సందర్భంగా హామీ ఇచ్చినప్పటికీ ఆచరణలో విస్మరించిందని గుర్తు చేశారు . గత ప్రభుత్వం ఇళ్ల స్థలాలు ఇవ్వకపోవడమే కాకుండా 1991లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన స్థలాలను వెనక్కి తీసుకుని తీవ్ర అన్యాయం చేసిందని తెలిపారు. ఈ విషయమై గత ప్రభుత్వంలో అధికారులకు విన్నవించినప్పటికీ ఫలితం లేదని గుర్తు చేశారు. రాష్ట్రంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉద్యోగులు, పెన్షనర్లకు నమ్మకం ఉందని, కాంగ్రెస్ ప్రభుత్వం మానవతా దృఎక్పథంతో వ్యవహరించి తమకు ఇళ్ల స్థలాలు కేటాయించి న్యాయం చేయాలని కోరారు. దీనికి గాను రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చొరవతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉద్యోగులు, పెన్షనర్లకు ఇళ్ల స్థలాలు ఇస్తుందనే విశ్వాసం వ్యక్తం చేశారు .రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా తెలంగాణ అమరవీరులకు నివాళులు అర్పిస్తూ... రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

# ఆల్వాల్ లోని తోట ముత్యాలమ్మా దేవాలయంలో ప్రత్యేక పూజలు

## పాల్గొన్న మల్కాజ్‌గిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి



ఆల్వాల్, మేజర్ న్యూస్ : ఇటీవల మల్కాజ్గిరి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి అధిక మెజారిటీ తో విజయాన్ని సాధించాలని కోరుతూ ఆల్వాల్ రైతు సొసైటీ మాజీ ఛైర్మెన్ తోట దశమంతా రెడ్డి ఆధ్వర్యంలో లో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా ఈ కార్యక్రమంలో అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి కూడా పాల్గొని ప్రత్యేక వూజల్లో భాగం గా,116 కొబ్బరికాయాలను,దశమంత రెడ్డి, స్థానిక నాయకులతో కలసి కొట్టి విజయాన్ని కలుగజేయాలని అమ్మావారిని వేడుకొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిమ కలిగిన తోట ముత్యాలమ్మ వారు, కోరిన కోర్కెలను తీర్చే ఇలావేల్పుగా పేరుపొందిందని, అందుకే మొన్న జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో ఘన విజయం సాధించాలని, ఈ నియోజకవర్గ ప్రజలకు సేవ చేసే భాగ్యాన్ని కలిగించాలని, ఆమె ఆశీస్సులు కోరుతూ ఆలయానికి వచ్చి ప్రత్యేక వూజల్లో పాల్గొన్నానని తెలిపారు. ఆ తల్లి దీవెనలతో విజయం సాధిస్తానని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ నాయకులు బోజి రెడ్డి, మధుసూదన్ రెడ్డి, నర్సిహ్మా రెడ్డి, సుద ర్శన్ రెడ్డి, కిషన్ పటేల్, శ్రీనివాస్ రెడ్డి, నవీన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# 'రావమ్మ భారతి'



మన దేశంలోనూ, ప్రపంచంలోనూ జరుగుతున్న పరిణామాలపై ప్రముఖ అభ్యుదయ కవి గజవెల్లి దశరథరామయ్య 'రావమ్మ భారతి'అని ఇలా స్పందించారు.. 1(పల్లవి). మేము పుట్టిన భరతనేలకు నిండుగ కైదండలిడుదుము తల్లిగుండెల సుగంధములను జాతి జనతకు అందజే తుము చరణములు-. 2. భరతనేలకు చెరుపు చేసే మూడులను దునుమాడి గెలుతుము. దేశమాత సమగ్రసౌష్టవ రూపశిల్పిగ కవులెల్లరు ము నిలిచి యు ందుము. 3. మానవతను మంటగలిపె మత పిశాచుల సతకరింతుము వర్తమాన చరిత్ర పుటలపై మత దుర్ధ్వము తొలగద్రోతుము. 4. వజ్రోత్సవప్రభ విరజాజులై భారతి పేరురములై కుసుమార పరిమలమ్ములు జిమ్మ రమణీయ గీతికల మధురానుభూతుల భరత జాతికి హాయి గొల్పజేతుము5. వేదవేంద్రులు మహామహోన్నతులు కవుల జ్ఞానభానుమయూకములు మెరసి భారతిగుండెన కవితా జయంతికల్ విరసె జాతి సమ్మోనతను కీర్తించ కవి కవితావిపంచికల్ మ్రోగె అక్షరసుధాఝురి మధురిమల్ పొంగనేలన6 దాశరథులు ధర్మకేతల పద సుధామాధుర్యమందు కదిలె పదుమలు చంద్రకిరణ సమ్మోహనమై..భారత శ్రోతల వీనుల విందు సల్ప స్వాతంత్ర గీతికలందు భాసుర మనోజ్ఞ ప్రౌఢిమరస భావములు ఉప్పొంగ కవి కలమ్మున జాతి సమైక్యత కైత రసభంగులు పొంగె స్వాతంత్రమహోన్నతి శ్రుతుల కవివర్యుల పండిత పామరులెల్లరు హసిత లసిత వికసిత ముఖకమలమ్ముల కల్మి నా దేశమని పొగడబోనిరి నీ ఖ్యాతి దిగ్దిగంతములు చేర ఈ విశ్వము క్రోధ మాత్సర్య దువ్యాళ క్షేలస్వార్థ హాలాహలంబు కీలభీరమై అల్లకల్లోలంబయ్యే ఈ జగమ్ము సర్వము దయాళువై లెమ్ము భారతి ఈ ధరత్రి రక్షితవు నీవై మమత సమత మాయమైన ధాత్రికి సమతాభావమ్ము నేర్ప సౌజన్యంతో రమణీయ సుమనోహర రథమ్మునెక్కి రావమ్మా భారతీ రుద్రకాళికా మూర్తివై మరో ప్రక్క స్వార్థ జాలలు పెరిగె విద్రోహమ్ముల్ పెక్కిటిల్లె కుటిల కపట దుర్వారంబు బలంబులిడే మనస్పర్థ సంకులమై ధాత్రికి శాంతిని ప్రసాదింప అడుగులిడి వడివడిగా రావమ్మా భారతి..కత్తికి పదునెక్కించి కుత్తుకల్ తెగకోసి మనుజులు ధనుజులుగా మారి అనుజుల మానప్రాణాలు దీసి ధరణిగుండియపై మరఫిరంగులు పేల్చి క్షిపణులు అంబరాన నడిపిరి పొగలు గగన వీధుల పొంగె భగభగ ధరణీతలంబు మండె ఇనుపగుండ్ల వానలు పొరలె నెత్తురు సోనలు ప్రవహించె మతము వేరొక మతము అంతము చేయబూనె క్షిపని యుగమ్ము ఈ జగమ్మునకు ఏమి ఫలమ్మునిచ్చునో దేశమును మరో దేశము మ్రింగువేళ ఈ వసుధాంగనముపై బాకును పూరేకుగా మార్చ రావమ్మ భారతి, ఒకవైపు ధ్యానుల మరో వైపు విజ్ఞానులు కల్లాకపటము ఎరుగని ప్రజల వధించిరి చూడు ఈ రాకాసి మూకల పోకార్చి శాంతిని దిద్ది తీర్చ ఈ వసుధాంగనముపై బాకును పూరేకుగా మార్చ రావమ్మ భారతి...!!(గజవెల్లి, బడ ంగ్‌పేట్8985 754016)

# నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

నిజాంపేట్ మేజర్ న్యూస్ : విద్యుత్ తీగలకు అడ్డుగా వస్తున్న చెట్ల కొమ్మలను తొలగించే కార్యక్రమంలో భాగంగా 11కేవీ సాయినగర్ ఫీడర్ నుండి నేడు మధ్యాహ్నం 2: 30 గంటల నుండి 5 గంటల వరకు సాయినగర్, ఏ ఎన్ జి, ఆర్ జి కె ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు బాచుపల్లి విద్యుత్ అధికారి ఏఈ ఒక ప్రకటనలో తెలియజేశారు.

# రికార్డు




కళానిలయం కార్యక్రమంలో వ్యవస్థాపకులు ఏ.సురేందర్,పుష్పలతలు అతిథుల చేతుల మీదుగా రికార్డును అందుకున్నారు. **-ముషీరాబాద్,మేజర్‌న్యూస్**

## విద్యార్థుల సృజనాత్మకతకు ప్రేరణనిచ్చే కొత్త రంగు పెన్సిల్స్ శ్రేణిని ఆవిష్కరించనున్న అప్సర

Hindustan Pencils Pvt. Ltd. NATARAJ apsara

హైదరాబాద్, మేజర్ న్యూస్ : అప్సర, నటరాజ్ లాంటి విఖ్యాత బ్రాండ్‌లతో ఎంతో ప్రసిద్ధి చెందిన హిందూస్తాన్ పెన్సిల్స్ వారు అత్యధిక నాణ్యత కలిగిన కలర్ పెన్సిల్స్ కలెక్షన్‌ను అందించబోతున్నందుకు సంతోషిస్తున్నారు. అప్సర కలర్ పెన్సిల్స్ తయారీలో వాడిన ప్రత్యేకమైన క్రొంగొత్త ఫార్ములేషన్ వల్ల అది మృదువైన ఇంకా అద్భుతమైన రంగును ఇస్తుంది, ఇది స్పష్టమైన మరియు అబ్బురపరిచే స్ట్రోక్‌లను సృష్టించగలదు. ఇవి వినియోగదారులను వాటి పనితీరుకి ముగ్ధులైపోయేలా చేయడమే కాక వాటి ఆకర్షణలో పడిపోయి, వారిలో సృజనాత్మకతను ఉరకలేసేలా చేయగలవు.

అప్సర కలర్ పెన్సిల్‌లలో పిగ్మెంట్‌ల చక్కని సాంద్రత వల్ల ఎంతో గాఢమైన రంగులను ఇస్తాయి. ఇది గొప్ప నాణ్యత ఉన్న పదార్థాలతో తయారు చేయబడి, మృదువైన స్ట్రోక్‌లను ఇస్తుంది, జాగ్రత్తగా ఎంపికచేయబడ్డ కలర్ షేడ్స్ వలన పిల్లలు తమ భావనలను సులభంగా వ్యక్తపరుస్తారు, పటుత్వాన్ని బాగా మెరుగుపరచినందున విరిగిపోవడం లాంటి సమస్యలు తగ్గాయి.

ఈ రంగు పెన్సిళ్ళు 5 నుంచి 10 సంవత్సరాల వయస్సు గల పిల్లల కోసం ప్రత్యేకంగా రూపొందించబడ్డాయి, ఈ కలర్ పెన్సిల్‌లతో రంగులు వేసేటప్పుడు మంచి అనుభూతిని పొందుతారు. అంతేకాదు, ప్రతి ప్యాక్‌లో ప్రత్యేకంగా రూపొందించిన కలర్–పెన్సిల్ చెక్కుకొనే షార్పెనర్ కూడా ఉంటుంది, ఇది పెన్సిల్ కొనకు చక్కగా పదునుగా చేసేలా జాగ్రత్తగా తయారు చేయబడింది. ఈ కలెక్షన్‌లలో రకరకాల అవసరాల కోసం హాఫ్–సైజ్ ఇంకా ఫుల్–సైజ్ వేరియంట్లు ఉన్నాయి.

హిందూస్థాన్ పెన్సిల్స్ ప్రెసిడెంట్ ప్రదీప్ ఉఘడే, ఈ కొత్త ఉత్పత్తులను లాంచ్ చేయడం పట్ల తన ఉత్సాహాన్ని వ్యక్తపరుస్తూ, "పిల్లలలో సృజనాత్మకతను మెరుగుపరిచేలా తోడ్పడేందుకు అధిక నాణ్యత మరియు సరసమైన మెటీరియల్‌తో అప్సర కలర్ పెన్సిల్స్ స్టూడెంట్ రేంజ్‌ను లాంచ్ చేయడంలో మా నిబద్ధతను తెలియజేస్తుంది. పిల్లలు ఈ రంగులను ఉపయోగించడం వలన వారిలోంచి బయటపడ్డ సృజనాత్మకత ఆస్వాదించేందుకు నేను ఎంతో ఉత్సుకతతో ఉన్నాను. ఈ రంగు పెన్సిల్‌లు మే 2024 నుండి ఆన్‌లైన్ ఇంకా రిటైల్ స్టోర్‌లలో లభిస్తాయి."అన్నారు.

హిందుస్తాన్ పెన్సిల్స్ గురించి:

హిందూస్థాన్ పెన్సిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ భారతదేశంలో అతిపెద్ద ప్రాథమిక పాఠశాల స్టేషనరీ తయారీ కంపెనీ. వారి బ్రాండ్‌లు అప్సర, నటరాజ్‌లు ఎంతో ప్రసిద్ధమైనవి. 1958 లో స్థాపించబడిన హిందుస్తాన్ పెన్సిల్స్ అత్యుత్తమ నాణ్యత గల స్టేషనరీ ఉత్పత్తులను తయారు చేసే కళలో సిద్ధహస్తులు. నవీన యంత్రాలను ఏర్పాటు










చేయడంతో, ఇవాల వారు 8.5 మిలియన్ పెన్సిల్స్, 1.7 మిలియన్ షార్ప్‌నర్‌లు, 2.7 మిలియన్ ఎరేజర్స్, 0.2 మిలియన్ స్కేల్‌లు మరియు 1 మిలియన్ పెన్నులను రోజువారీగా ఉత్పత్తి చేస్తున్నారు, అలాగే స్టేట్ ఆఫ్ ది ఆర్ట్ తయారీ యూనిట్లను కలిగి ఉన్నారు. వారు అధిక నాణ్యత గల ఉత్పత్తులను తయారు చేయడంలో విశ్వాశం కలిగి ఉన్నారు.

## గోద్రెజ్ మై ఫార్మ్‌తో ఇంటి ముంగిట్లోకే తాజా పాలు



హైదరాబాద్ మేజర్ న్యూస్ : భారతదేశపు డైవర్సిఫైడ్ అగ్రి బిజినెస్ దిగ్గజం గోద్రెజ్ ఆగ్రోవెట్ లిమిటెడ్ (జీఏవీఎల్) అనుబంధ సంస్థయిన క్రీమ్ లైన్ డైరీ ప్రొడక్ట్స్ లిమిటెడ్ (సీడీపీఎల్) నేరుగా గోద్రెజ్ వ్యవసాయ క్షేత్రం నుంచి వినియోగదారుల ఇంటి ముంగిట్లోకి తాజా పాలు అందించేలా గోద్రెజ్ మై ఫార్మ్ పాలను హైదరాబాద్ లోని తాజ్ డెక్కన్ హొటల్ లో ఆవిష్కరించింది. ఈ సందర్భంగా గోద్రెజ్ జెర్సీ సీఈవో శ్రీ భూపేంద్ర సూరి మాట్లాడుతూ గోద్రెజ్ మై ఫార్మ్ పాలు నేరుగా గోద్రెజ్ స్వంత ఫార్మ్ నుంచి సోర్స్ చేయబడి, పాశ్చరైజ్ చేయబడి, అదునాతన టెక్నాలజీతో ప్యాక్ చేయడం వల్ల సహజసిద్ధమైన రుచి, పోషక విలువలను కోల్పోకుండా తాజాగా ఉంటాయి. హైదరాబాద్లో మాత్రమే అందుబాటులో ఉండే ఈ పాలను, తీయడం నుంచి వినియోగదారులకు చేర్చే వరకు ప్రక్రియ అంతా ఆటోమేటెడ్, మనిషి చేయి తగలని విదంగా ఉంటుంది. ఫీడింగ్ నుంచి బ్రీడింగ్ వరకు సరఫరా వ్యవస్థ అంతా సింగిల్ పాయింట్ నుంచి నియంత్రించబడుతుంది.భారతీయ వినియోగదారులు నేడు తమ ఆరోగ్యం విషయంలో మరింత శ్రద్ధ వహిస్తున్నారు. తమకు, తమ కుటుంబం కోసం అత్యుత్తమమైనవి ఎంచుకోవడంపై దృష్టి పెడుతున్నారు. 'బాటమ్స్ అప్... ఇండియా సిప్ 'టూ మిల్క్ పేరిట రూపొందించిన మిల్క్ రిపోర్టులోను ఇవే అంశాలు వెల్లడయ్యాయి. ప్రతి ఇద్దరు వినియోగదారుల్లో ఒకరు, పాలు కొనుగోలు చేసేటప్పుడు కల్తీ జరగలేదనే భరోసాతో పాటు పరిశుభ్రమైన సోర్సింగ్, ప్రాసెసింగ్, ప్యాకేజింగ్ను కూడా పరిగణనలోకి తీసుకుంటున్నారు."పాల ఉత్పత్తి, పంపిణీ విషయాల్లో గోద్రెజ్ ఎన్నో జాగ్రత్తలు తీసుకుంటుంది. ఆవుల బాగోగులు బట్టి పాల నాణ్యత ఆధారపడి ఉంటుంది కాబట్టి మేము 1,400 పైచిలుకు ఆవులకు సంబంధించి వ్యక్తిగతంగా శ్రద్ధ తీసుకుంటాం. క్రమం తప్పకుండా వాటి ఆహారం, ఆరోగ్యాన్ని కూడా పర్యవేక్షిస్తుంటాం. దీనికి మా అధునాతన ప్రాసెసింగ్ ప్లాంటు, సంపూర్ణంగా నియంత్రిత సప్లై చెయిన్ కూడా తోడు కావడం వల్ల పౌష్టికమైన, ఎవరి చేయి తాకని, తాజా పాలను అందించగలుగుతున్నాం. పాలిచ్చిన ఆవు నుంచి ప్యాకేజింగ్ వరకూ అన్ని అంశాలను ట్రేస్ చేయగలిగే విధానం వల్ల భద్రత విషయంలోనూ భరోసా ఉండగలదు. దీనితో వినియోగదారులు తమ పెరట్లోని ఆవు ఇచ్చిన పాల తరహాలోనే నాణ్యమైన గోద్రెజ్ మై ఫార్మ్ మిల్క్ ను ఆస్వాదించవచ్చు" అని మై ఫార్మ్ మిల్క్ ఆవిష్కరణ సందర్భంగా తెలిపారు. ఈ సందర్భంగా ఆవిష్కరించిన మిల్క్ రిపోర్టు ప్రకారం 55 శాతం మంది వినియోగదారులు అన్ బ్రాండెడ్ పాలు అనారోగ్యకరమైనవిగా ఉంటున్నాయని అభిప్రాయపడ్డారు. అత్యంత నాణ్యమైన, సురక్షితమైన పాల కోసం అవసరమైతే మరింత ఎక్కువ చెల్లించేందుకు సిద్ధమని 90 శాతం మంది వినియోగదారులు తెలిపారు. స్వచ్ఛమైన, సురక్షితమైన పాల ఉత్పత్తులకు నెలకొన్న డిమాండ్ను ఈ నివేదిక పునరుద్ఘాటిస్తోంది గోద్రెజ్ మై ఫార్మ్ పాల ధర 500 మి.లీ.కు రూ. 50 గా ఉంటుంది.అని తెలిపారు.

## ఫార్ములా ఇ షాంఘైలో జాగ్వార్ టిసిఎస్ రేసింగ్ డబుల్ పోడియమ్‌కు ఎవాన్స్ క్యాసిన్



సోమాజిగూడ/మేజర్ న్యూస్: షాంఘై ఈ–ప్రిక్స్‌లో జరిగిన ఏబీబీ ఎఫ్ఐఏ ఫార్ములా ఈ వరల్డ్ ఛాంపియన్‌షిప్ రౌండ్ 11లో విజయం సాధించేందుకు జాగ్వార్ టిసిఎస్ రేసింగ్ యొక్క మిచ్ ఎవాన్స్ చివరి ల్యాప్ విన్యాసాన్ని తీసివేసి, టీఏజీ హ్యూయర్ పోర్షే యొక్క పాస్కల్ వెహర్‌షిప్‌లీన్ నుండి విజయాన్ని చేజిక్కించుకున్నాడు. గ్రిడ్‌లో మూడవది నుండి ప్రారంభించి, ఎవాన్స్ త్వరగా ల్యాప్ 7 ద్వారా ముందు స్థానానికి చేరుకున్నాడు. పోల్‌సిటర్ జీన్–ఎరిక్ వెర్గ్నే (డీఎస్ పెన్స్కి ) నిస్సాన్ యొక్క ఆలివర్ రోలాండ్‌లను అధిగమించాడు. ఎవాన్స్ పోర్షెస్ ఆఫ్ వెర్లీన్ ఆంటోనియో ఫెలిక్స్ డా కోస్టా రెండింటినీ కూడా తీసుకున్నారు. ఎందుకంటే ద్వయం ట్రాక్ పొజిషన్‌ను నిర్వహించడానికి మరియు వారి శక్తి స్థాయిలను సమర్థవంతంగా నిర్వహించడానికి అటాక్ మోడ్ ద్వారా కలిసి పనిచేశారు.ఏబీబీ ఎఫ్ఐఏ ఫార్ములా ఈరేసు పురోగమిస్తున్నప్పుడు, మిడ్–ప్యాక్ గందరగోళాన్ని నివారించడం మరియు పోడియం వద్ద షాట్‌ను భద్రపరచడం లక్ష్యంగా మొదటి ఆరుగురు డ్రైవర్లు స్థానం కోసం ప్రయత్నించారు. 16వ ల్యాప్‌లో సగం వరకు, వెర్లీన్ నేతృత్వంలోని పోర్షేలు మరియు ఎవాన్స్‌తో కలిసి మైదానంలో ఆధిపత్యం చెలాయించారు.ల్యాప్ 19లో, ఎవాన్స్, కొంచెం శక్తి ప్రయోజనంతో, సెక్టార్ 1లో డా కోస్టాను అధిగమించాడు. అదే సమయంలో, జాగ్వార్ టిసిఎస్ రేసింగ్‌కు చెందిన ఛాంపియన్‌షిప్ లీడర్ నిక్ కాసిడీ ల్యాప్ 23 నాటికి నాల్గవ స్థానానికి చేరుకోగలిగాడు. ప్రస్తుత ఛాంపియన్ జేక్ డెన్నిస్ (ఆండ్రెట్టి ఫార్ములా ఈ టీమ్) క్లుప్తంగా లీడ్ గ్రూప్‌లో చేరారు.

# పూణేలో కార్నింగ్ కొత్త డిజిటల్ సెంటర్

సోమాజిగూడ/మేజర్ న్యూస్:కార్నింగ్ ఇన్కార్పొరేటెడ్ (ఎన్ వి ఎస్ సి : జి ఎల్ డబ్ల్యూ), మెటీరియల్ సైన్స్ లో ఒక ప్రపంచంలో ఒక నాయకుడిగా దాని కొత్త డిజిటల్ ఐ టి కేంద్రాన్నిపూణే మహారాష్ట్ర లో ఒక గ్లోబల్ కేపబిలిటీ సెంటర్(జి సి సి) ని ప్రకటించింది. ఈ సంస్థ కొత్త డిజిటల్ నైపుణ్యాన్ని మెరుగుపరుస్తుంది. భవిష్యత్తులో టెక్నాలజీ పత్రాలను కార్నింగ్ కి సహాయం చేస్తుంది. సంస్థ పురోగతికి మద్దతు కి ఆ ప్రాంతంలో అంతర్జాతీయంగా సహాయం చేస్తుంది.

గత రెండు సంవత్సరాలుగా కొత్త కేంద్రం 100 కొత్త ఉద్యోగాలను సృష్టిస్తుంది మరియు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ లో సంస్థ యొక్క పనితీరు ని మెరుగుపరుస్తుంది. దీనికి సప్లై చెయిన్, డేటా, సైబర్ మరియు ఇతర డిజిటల్ ప్రాంతాలలో నైపుణ్యం అవసరం.ప్రస్తుత పరిశోధన, పురోగతి మరియు ఇంజినీరింగ్ సౌకర్యం, కార్నింగ్ రీసెర్చ్ సెంటర్ ఇండియా యొక్క ఇది సంస్థ ప్రస్తుత పరిశోధనకు సమీపంలో ఉంది.

డిజిటల్ ఆధునీకరణ లో ముఖ్య ప్రదేశాలలో నపుణ్యాన్ని కార్నింగ్ ని విస్తరిస్తున్నప్పుడు, ఇండియా లో గొప్ప సామర్థ్యం కనిపిస్తుంది%–% మరియు పూణే లో ముఖ్యంగా ఉంటుంది," అని సౌమ్యా సీతారామన్, కార్నింగ్ యొక్క సీనియర్ వైస్ ప్రెసిడెంట్ మరియు చీఫ్ డిజిటల్ మరియు ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ అన్నారు. "ఇండియా లో ఉన్న మన బృందానికి ఆకాశమే హద్దు. మా టెక్నాలజీ లకు మద్దతు ఇవ్వడానికి మేము ఎక్కువ అనిపుణ్యం ఉన్న వారిని నియమించాలి అనుకుంటున్నాము మరియు వారికి వారి పాత్రల్లో మరియు భవిష్యత్తులో ఎదిగే అవకాశాలను అందిస్తున్నాము."

60 కన్నా ఎక్కువ సంవత్సరాల నుంచి కార్నింగ్ ఇండియా యొక్క ఆధునిక ప్రయాణంలో ముఖ్య పాత్ర ని పోషిస్తుంది. కార్నింగ్ ఇండియా యొక్క ఆధునిక ప్రయాణంలో ముఖ్య పాత్ర ని పోషిస్తాయి. గత రెండు సంవత్సరాలుగా సంస్థ దాని వైర్లెస్ ఇండియా పురోగతి కేంద్రాన్ని తెరిచింది. ఇది గ్లోబల్ మరియు భారత సంస్థలకి 5 జి టెక్నాలజీ ని అలవరచుకోవడానికి సహాయం చేస్తుంది మరియు అది ఎస్ జి డి ఫార్మా తో కొత్త భాగస్వామ్య సంస్థ ని ఏర్పరిచి కొత్త గ్లాస్ ట్యూబింగ్ సామర్థ్యాన్ని అందిస్తుంది. ఒపీఈమస్ ఇన్ఫ్రాకాం తో తన భాగస్వామ్య సంస్థ మనకి ఎన్నడూ చూడని స్థానిక గ్లాస్ కవర్ ఫినిషింగ్ ప్లాంట్ ని అందిస్తుంది మరియు ఇది పెరుగుతున్న మొబైల్ వినియోగదారుల ఎలెక్ట్రానిక్ పరిశ్రమ ని మెరుగుపరుస్తుంది.

కొత్త మార్గాల్లో డేటాను ఉపయోగించుకోవడంలో మాకు సహాయపడే నైపుణ్యం కలిగిన నిపుణులను నియమించుకోవడానికి మేము సంతోషిస్తున్నాము, ముఖ్యంగా స్మార్ట్ తయారీ మరియు కృత్రిమ మేధస్సు మరియు మెషిన్ లెర్నింగ్‌ను వేగంగా అభివృద్ధి చేయడం కోసం పనిచేస్తుంది.1960 నుంచి కార్నింగ్ ఇండియా యొక్క ఆధునిక ప్రయాణాన్ని మెరుగుపరచడంలో ముఖ్య పాత్ర ని పోషించింది– ఇప్పుడు మేము భారత దేశం యొక్క తయారీ మరియు సేవల విభాగం లో ముఖ్య పాత్ర ని పోషించాలి అనుకుంటున్నాం," అని కార్నింగ్ ఇండియా యొక్క మేనేజింగ్ డైరెక్టర్ సుధీర్ పిళ్లై అన్నారు. "మా కొత్త డిజిటల్ మరియు ఐ టి సెంటర్ తో ఈ ఆర్ పి తో పాటు సైబర్ సెక్యూరిటీ తో ఈ సమర్థ్యాలను మెరుగుపరచడంలో సహాయం చేస్తుంది మరియు డిజిటల్ మరియు ఐ టి కేంద్రాన్ని మెరుగుపరుస్తుంది %–% ఇండియా మరియు ప్రపంచంలో ఉండే కార్నింగ్ స్థానాలకు అందిస్తుంది."

## ఐడీఈఎంఐఏ, ఐఐటీ హైదరాబాద్ భాగస్వామ్యం



హైదరాబాద్, మేజర్ న్యూస్: పోస్ట్ క్వాంటం క్రిప్టోగ్రఫీలో ప్రముఖ కంపెనీ ఐడీఈఎంఐఏ, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, హైదరాబాద్ (ఐఐటీ హైదరాబాద్)తో వ్యూహాత్మక పరిశోధన భాగస్వామ్యాన్ని కుదుర్చుకుంది. ఈ భాగస్వామ్య లక్ష్యం క్వాంటం బెదిరింపులకు వ్యతిరేకంగా గోప్యతా ఫ్రేమ్‌వర్క్‌లను బలోపేతం చేయడం, పోస్ట్–క్వాంటం స్కీమ్‌ల రూపకల్పనపై ప్రత్యేక దృష్టి పెట్టడం, దీర్ఘకాలిక భద్రతను నిర్ధారించే పోస్ట్–క్వాంటం క్రిప్టోగ్రఫీ పరిష్కారాలను రూపొందించడం. ఈ ప్రాజెక్ట్‌లో భాగంగా ఐఎస్టీ నాలుగేళ్ల వ్యవధిలో పీహెచ్‌డీ స్కాలర్‌లను స్పాన్సర్ చేస్తుంది. భారతదేశంలో పోస్ట్ క్వాంటం క్రిప్టోగ్రఫీ ప్రయత్నాలను అభివృద్ధి చేయడంలో ఐఎస్టీ క్రియాశీలకంగానూ ప్రభుత్వ సంస్థలతో సహకారాన్ని కలిగి ఉంటుంది. టీఎస్డీఎస్ఐ, టీఈసీ, సీడీవోటీతో సహా భారతదేశంలోని ప్రామాణీకరణ సంస్థలు, సంస్థలకు కంపెనీ చురుకుగా సహకరిస్తుంది.ఈ సందర్భంగా ఐఐటీ హైదరాబాద్ పూర్వ విద్యార్థులు, కార్పొరేట్ రిలేషన్స్ డీన్ డాక్టర్ ముద్రికా ఖండేల్వాల్ మాట్లాడుతూ క్వాంటం అనంతర పరిశోధనను అభివృద్ధి చేయడంలో ఐడీఈఎంఐఏతో కలిసి ఈ ప్రయాణాన్ని ప్రారంభించేందుకు సంతోషిస్తున్నామన్నారు. క్రిప్టోగ్రాఫిక్ సిస్టమ్‌ల భవిష్యత్తును రూపొందించే లావాదేవీలను భద్రపరిచే మార్గదర్శక పరిష్కారాల కోసం ఎదురు చూస్తున్నామని తెలిపారు.ఈ సందర్భంగా ఐడీఈఎంఐఏ సెక్యూర్ ట్రాన్సాక్షన్స్ క్రిప్టోగ్రఫీ, సెక్యూరిటీ ల్యాబ్ డైరెక్టర్ ఆర్%డ%డీ పాల్ డిస్చాంప్ మాట్లాడుతూ ఐఐటీ హైదరాబాద్‌తో ఈ భాగస్వామ్యాన్ని ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. క్వాంటం అనంతర కాలంలో సాంకేతికతను అభివృద్ధి చేయడానికి, సమాచారాన్ని భద్రపరచడానికి కట్టుబడి ఉన్నామన్నారు. తరువాతి తరం మేధావులు, ఇంజనీర్‌లను పెంపొందించడం ద్వారా ఐఐటీ హైదరాబాద్ వంటి సంస్థలతో సహకారాన్ని పెంపొందించడం ద్వారా సురక్షితమైన డిజిటల్ భవిష్యత్తు దిశగా పరిణామానికి నాయకత్వం వహిస్తున్నామని తెలిపారు.

### గాంధీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో

# నిత్యవసర సరుకుల పంపిణీ

### గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు



చండూర్, మేజర్‌న్యూస్ : రెండు సంవత్సరములు వరకు ప్రతినెల 20 మంది నిరుపేదలకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల విలువ చేసే నిత్యావసర సరుకుల పంపిణీ చేయాలనే లక్ష్యంతో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు ఈ సంవత్సరం జనవరి నెల ఒకటో తేదీన ప్రారంభించిన గాంధీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో "నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ" కార్యక్రమం గురువారం నాడు తన కూతురు కోడి శృతి పుట్టిన రోజు సందర్భంగా స్థానిక గాంధీజీ విద్యాసంస్థల యందు ఆరవ నెల పంపిణీ చేయడం జరిగింది. నిరుపేదల సమక్షంలో కేక్ కట్ చేసి తన కూతుళ్లతో నిత్యావసర సరుకులను అందించారు. తదపరి అందరికి అన్నదానం చేసి వారితో కలిసి భోజనం చేశారు. నిరుపేద మహిళలందరు కోడి శ్రీనివాసులు గారు ప్రతి నెల నిత్యావసర సరుకులను అందించడమే కాకుండా, ఈనెల తమ కూతురు పుట్టిన రోజు వేడుకలను మాతో కలిసి జరుపుకోవడం మాకు ఆనందంగా ఉందని, వారి కుటుంబం నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో వర్ధిల్లాల ఆశీర్వదించారు. ఈ సందర్భంగా గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ జీవితంలో మా కుటుంబం సంపాదించిన సంపాదనలో కొంత శాతం నిరుపేద ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో, మా కుటుంబ సభ్యులంతా ఆలోచించి తీసుకున్న నిర్ణయం అని, భవిష్యత్తులో మరెన్నో సేవా కార్యక్రమాలు మా గాంధీజీ ఫౌండేషన్ తీసుకువస్తుందని తెలిపారు. నిరుపేదలకు చేసే సేవ దేవునికి చేసే సేవతో సమానమని అన్నారు. మనం పుట్టేటప్పుడు ఏమి తీసుకురాలేదని వెళ్లేటప్పుడు ఏమి తీసుకుపోమని, ఉన్నంతవరకు మా కుటుంబం పేదలకు సేవ చేస్తూనే ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్ యాదవ్, కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్, గాంధీజీ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి కోడి అరుణ, గాంధీజీ ఫౌండేషన్ సభ్యులు రావిరాల గణేష్, రావిరాల రమేష్, కోడి ప్రీతి, ఇరిగి వెంకటేశం, ప్రిన్సిపాల్ సత్యనారాయణ మూర్తి, ఏలె చంద్రశేఖర్, బుషిపాక యాదగిరి, బోడ విజయ్, గోపి పాల్గొన్నారు.

# పలు బాధిత కుటుంబాలను పరామర్శించిన ప్రభుత్వ విప్



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం చల్లూరు గ్రామంలో గురువారం పలు కుటుంబాలను ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పరామర్శించారు. గ్రామానికి చెందిన బైకని బీరప్ప అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబాన్ని. అదే గ్రామానికి చెందిన గుంటి బాలమ్మ గుండెపోటుతో మృతిచెందగా వారి కుటుంబాలను పరామర్శించారు. యాదగిరిగుట్ట మండలం చోల్లేరు గ్రామానికి చెందిన దొంతిసారం మిథున్ ప్రమాదవశాత్తు మృతిచెందగా అతడి మృతదేహానికి ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గారు పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.

# సీతారాముల కళ్యాణంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ అయిలయ్య



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యువత దైవచింతనలో గడుపుతూ సన్మార్గంలో పయనించాలని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని వంగపల్లి గ్రామంలో గల రామాలయ వార్షికోత్సవంలో ఆయన పాల్గొన్నారు. సీతారాముల కళ్యాణతంతును తిలకించారు. ప్రజలంతా సుఖశాంతులతో గడపాలని ఆయన మొక్కుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కానుగు కవిత, ఎంపీటీసీ రేపాక మౌనిక, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కానుగు బాలరాజు గౌడ్, భక్తులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న పంచాయతీ కార్యదర్శి కవిత

### కృతజ్ఞతలు తెలిపిన గ్రామ ప్రజలు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : నల్లగొండ జిల్లా చింతపల్లి మండలం హొమం తలపల్లి గ్రామపంచాయతీలో పనిచేసే సిబ్బంది ముదిగొండ జంగమ్మ గత మూడు సంవత్సరాల నుండి గ్రామ పంచాయతీలో స్వీపర్‌గా పనిచేస్తుంది. అయితే గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న జంగమ్మ గురువారం మృతి చెందింది. దీంతో గ్రామపంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న ధనావత్. కవిత మృతురాలి కుటుంబానికి 5000 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేసి మానవత్వం చాటుకుందని గ్రామ ప్రజలు ప్రశంసించారు.

# మానవత్వం చాటుకున్న ఆల్ మెకానిక్ అసోసియేషన్ సభ్యులు

### - మెకానిక్ కుటుంబానికి ఒక లక్ష రూ.ల ఆర్థిక సహాయం అందచేత



కొండమల్లేపల్లి, మేజర్ న్యూస్ : కొండమల్లేపల్లి మండల కేంద్రంలో అంజి అనే కారు మెకానిక్ అనారోగ్యంతో మంగళవారం మృతి చెందాడు. ఇతను ఎన్నో సంవత్సరాలనుండి హైదరాబాద్ రోడ్డు నందు గల కారు మెకానిక్ షెడ్‌లో పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. మృతుడికి భార్య, ఇద్దరు ఆడ పిల్లలు, ఒక అబ్బాయి కలరు. అనంతరం విషయం తెలుసుకున్న తోటి మెకానిక్ అసోసియేషన్ మిత్రులు అందరూ కలిసి ఆల్ మోటార్ మెకానిక్ ఫీల్డ్ అసోసియేషన్ డివిజన్ అధ్యక్షులు సీమర్ల సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో తమ వంతు బాధ్యతగా మానవత్వంతో ఒక లక్ష రూపాయలు కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందచేసారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు మక్బుల్, రాము, శ్రీనివాస్, ఆంజనేయులు, సైదులు, తిరుపతయ్య, హనుమంత్, అంజి, చారి, మహేష్, ఆటో మెకానిక్ మబుల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం పాలన పై దృష్టి పెట్టాలి

### తాటికొండ సీతయ్య



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం పాలన పై దృష్టి పెట్టకుండా గత ప్రభుత్వాలను విమర్శిస్తూ కాలయాపన చేస్తూ మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలోని విలేకరుల సమక్షంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ వాళ్లు ఇచ్చిన నహామీలను ప్రజలు అడుగుతారనే భయంతో చిహ్నాలను మారుస్తామని ప్రకటన లు చేస్తూ ప్రజలను మభ్య పెట్టే పని చేస్తుందని, ఇకనైనా ఈ విధానాన్ని మానుకొని కాంగ్రెస్ ప్రభుత్వం పాలన పై దృష్టి సారించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు గుండాగాని రాములు గౌడ్, గోపగాని శ్రీనివాస్, గోపగాని వెంకన్న పాల్గొన్నారు.

# మత్స్య సహకార ఎన్నికలు జరపాలి

### రమణ ముదిరాజ్



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : ఉన్న సొసైటీకి ఎన్నికలు పెట్టండి మెుర్రో అంటే కొత్త సొసైటీని ఏర్పాటు చేస్తాం అంటున్న మత్స్యశాఖ అధికారులు. తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మత్స్యకారుల సంక్షేమ సంఘం టిఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు లోకనబోయిన రమణ ముదిరాజ్, జిల్లా కేంద్రంలోనీ మత్స్యశాఖ అధికారిని కలిసి నల్లగొండ జిల్లాలో పురాతనమైనటువంటి నల్లగొండ జిల్లా మత్స్య సొసైటీకి గత కొన్ని ఏళ్లుగా ఎన్నికలు నిర్వహించకుండా అశ్రద్ధ చేసి ఇవ్వాలా కొత్తగా నూతన సొసైటీని ఏర్పాటు చేస్తామంటూ చీఫ్ ప్రమోటర్ నూ జనరల్ బాడిని ప్రకటిస్తామని ఈనెల 7వ తారీఖున సమావేశం ఉంటుందని చెప్పడాన్ని వ్యతిరేకిస్తున్నామని అట్టి నిర్ణయాన్ని వెనుకకు తీసుకోని గతంలో ఉన్న నల్లగొండ జిల్లా మత్స్య సొసైటీకి రాజ్యాంగ బద్దంగా రహస్య ఓటింగ్ బ్యాలెట్ పేపర్ ద్వారా ఎలక్షన్ పెట్టాలని లేఖను అందచేసారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలో ఇప్పటివరకు ప్రభుత్వం తరపున మత్స్యశాఖ ఏర్పాటు చేసిన 249 మత్స్య సొసైటీలలో ఎన్నికలు జరగకుండా ఉన్న అతి పెద్ద ప్రాజెక్టులు మూసి రిజర్వాయర్, ఏకేబీఆర్ ప్రాజెక్టులతో పాటు పాటు పెండింగ్‌లో ఉన్న వందకు పైగా మత్స్య సొసైటీలకు ఎన్నికలు నిర్వహించి పాలకమండల్లు ఏర్పాటై ఆ సొసైటీలు కూడా తమ న్యాయమైన ఓటు హక్కును వినియోగించుకునేలా చేసిన తరువాతే జిల్లా మత్స్య సొసైటీ ఎలక్షన్స్‌కి జిల్లా మత్స్యశాఖ వెళ్ళాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో మత్స్యకారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాముల అశోక్ ముదిరాజ్, రాష్ట్ర యువత ఉపాధ్యక్షులు జిట్టబోయిన రమేష్, నల్లగొండ పట్టణ అధ్యక్షుడు గుడిసె కృష్ణ, రాఖి తదితరులు పాల్గొన్నారు.